RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



16 ఫిబ్రవరి 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:220

# ఘనంగా బంజారా సంత్ సేవాలాల్ జయంతోత్సవాలు

**హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క**
**గిరిజన సాంస్కృతిక మూలాలను కాపాడుకోవాలని పిలుపు**





బంజారా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో ఉన్న సేవాలాల్ బంజారా భవన్లో ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన భోగ్ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని భోగ కుండ్ లో నెయ్యి, పవిత్ర ద్రవ్యాలు సమర్పించి, సేవాలాల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఉత్సవాలకు విచ్చేసిన వేలాది మంది లంబాడీ గిరిజన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలకు అతిథులుగా విచ్చేసిన మంత్రివర్యులు భట్టి విక్రమార్క, డా. ధనసరి అనసూయ సీతక్క, ఎంపీలు బలరాం నాయక్, అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, విప్ రాంచందర్, ప్రజా ప్రతినిధులు రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, కార్పొరేటర్ విజయారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులను గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా. ఎ. శరత్ గారి ఆధ్వర్యంలో అధికారులు, లంబాడీ కళాకారుల బృందాలు కళా ప్రదర్శనలతో ఆహ్వానించారు. అందరూ సేవాలాల్ విగ్రహం ముందు నంగారాలను మోగించి, భోగ్ సమర్పించి పూలు అర్పించారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ సేవాలాల్ చరిత్రను భావితరాలకు అందించడమే ఆ మహానుభావునికి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. గిరిజన సాంస్కృతిక మూలాలను కనీసం సందర్భోచితంగానైనా ప్రదర్శించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజనులు తమ ఇళ్ళల్లోనైనా తమ తమ మాతృ భాషలను మాట్లాడుతూ తమ తమ అస్తిత్వాలను కాపాడుకోవాలన్నారు. గిరిజన సమాజ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వక్తలు ప్రస్తావించినట్లుగా వచ్చే సంవత్సరం ఎల్బీ స్టేడియం వంటి విశాలమైన స్థలంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించే అంశం, భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో బంజారా భాషను చేర్చే అంశం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి సానుకూల నిర్ణయాలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా బంజారా గురువులు, బంజారా గాయని రోహిణి, క్రికెటర్ కావ్యశ్రీ, పర్వతారోహకులు మోతె రాందాస్, భూక్యా యశ్వంత్, ఎంబ్రాయిడరీ కళాకారుడు బని నవీన్ లను సన్మానించారు.

కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డా.ఎ.శరత్ అధ్యక్షత వహించారు. గిరిజన తెగల జాతీయ సంఘం సభ్యులు శ్రీ హుస్సేన్ నాయక్, ట్రైకార్ చైర్మన్ శ్రీ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపీ వి. హన్మంతరావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బంజారా కళాకారులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, బంజారా సంఘాల సభ్యులు, వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి, టిసిఆర్ %ఽ% టీఐ సంచాలకులు డా.వి. సముజ్వల, చీఫ్ ఇంజనీర్ శ్రీ శంకర్, జీసీసీ జీఎం శ్రీ వి. సీతారామ్, ట్రైకార్ జీఎం శ్రీ శంకర్ రావు, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ కు సీఎం రేవంత్ నివాళి



**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం పూలమాల వేసి నివాళు లర్పించారు.

# నీటిపారుదల రంగం పారదర్శకంగా ఉండాలి

**ప్రాజెక్ట్ ల పురోగతి పై పర్యవేక్షణ పెంచాలి**
**రాజస్థాన్ లో జరుగు నీటిపారుదల శాఖా మంత్రుల సమావేశానికి సమగ్ర నివేదిక రూపొందించాలి**
**నీటిపారుదల శాఖా రాష్ట్రంలో సాధించిన విజయాలు,సంస్కరణలలు,డిజిటల్ మానిటరింగ్ తో పాటు ఆధునిక నీటి నిర్వహణపై ప్రజెంటేషన్**
**మైక్రో ఇరిగేషన్ అమలు తీరుపై జాతీయ స్థాయిలో గణాంకాలతో సహా ప్రదర్శన**
**ప్రాజెక్ట్ ల పూడిక తీత పై ఇతర రాష్ట్రాలకు దిశా-నిర్దేశం**
**ఎస్.ఎల్.బి.సి,డిండి,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ల పురోగతి పై సమీక్ష**
**పనుల ఆలస్యం చేస్తే సహించేది లేదు**
**తెలంగాణా రాష్ట్రంలో నీటి నిల్వల పెంపుపై ప్రత్యేక దృష్టి**
**౼మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

వార్తా 2 లో



# రాష్ట్రంలో బిల్డర్స్ కు సంపూర్ణ సహకారం

# బిల్డర్స్ కు స్వర్గధామం హైదరాబాద్

**ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం**
**హైదరాబాదులో డీజిల్ వాహనాలను దశలవారీగా ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తాం**
**మూసి పునర్జీవనానికి ముందుకు పోతాం.. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపిస్తాం ఉప ముఖ్యమంత్రి భట్టి**




హైదరాబాద్ బిల్డర్స్, డెవలపర్స్ ను రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన పౌరులుగా చూస్తుంది, వారు సంపద సృష్టికర్తలు, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు వారికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం నోవాటేల్లో జరిగిన తెలంగాణ బిల్డర్స్ గ్రీన్ సమ్మిట్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిల్డర్స్ కు ఎలాంటి ఇబ్బందులు లేని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది, ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసి బిల్డర్స్, డెవలపర్స్ ను ఇబ్బంది పెట్టే పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే వ్యక్తులుగా బిల్డర్ కు సంపూర్ణ సహకారం అందిస్తాం, బిల్డర్స్కు హైదరాబాద్ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఒక యువ రాష్ట్రం, ప్రపంచ పటంలో రైజింగ్ గా కనిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు.

నెట్ జీరో సిటీ ఒప్పందం చేసుకొని హైదరాబాద్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుంది అన్నారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఢిల్లీ ప్రజలు స్థానికంగా ఉండేందుకు ఇబ్బందులు పడుతున్నారు ఒక సీజన్లో అక్కడి నుంచి పౌరులు వలస వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఆ దుస్థితి హైదరాబాద్ కు రాకుండా ఉండేందుకు పలు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

హైదరాబాద్ నగరంలోని డీజిల్ వాహనాలను దశలవారీ ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తున్నట్టు తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయాన్ని కోల్పోయి రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించేందుకు కూడా వెనుకాడ లేదని తెలిపారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం అన్నారు.

ఫోర్త్ సిటీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ. ప్రపంచ కేంద్రంగా ఫోర్త్ సిటీని తీర్చి దిద్దుతాం అన్నారు. నెట్ జీరో సిటీ నిర్మాణంలో భాగంగా ఈ ప్రాంతంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుందని వివరించారు.

మూసి పునర్జీవనం రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయి, దశాబ్ద కాలంగా కాలుష్య కాసారంతో ప్రజలు జీవించడానికి ఇబ్బంది పడుతున్నారు.. ఈ నదిలో పరిశుభ్రమైన నీరు పారించి.. మూసి హైదరాబాద్కు ఒక వరంలా మారుస్తాము, హైదరాబాదును అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం అన్నారు. ఈ క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎంత ఖర్చు అయినా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.

హైదరాబాద్ చుట్టుపక్కల పెట్టుబడులకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు దావోస్లో పర్యటించి 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని వివరించారు.

2029–30 కి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త విద్యుత్ పాలసీలో స్పష్టం చేశామని, 35 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు.

ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపించేందుకు కేవలం అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాదు నగరానికి ఒక ఏడాదిలో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం హైదరాబాదును ఉన్నత స్థానానికి తీసుకువెళ్లిందని తెలిపారు.

# భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ లక్ష్మణ్ రావు**




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** దేవాలయాల భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలోని దూతరీ మాట్ టెంపుల్ (షాహినాథ్ గంజ్ ) ,మహాదేవ్ టెంపుల్ (ఫీల్ ఖానా),మహాలక్ష్మి టెంపుల్ (ఫీల్ ఖానా) ఒక్కో దేవాలయాలకు సంబంధించిన భూములను భూకబ్జాదారులు ఆక్రమించి 1100 గజాల నుండి 2000 గజాలను అమ్ముకోవడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాబలం

16 ఫిబ్రవరి 2025 ఆదివారం

# నూతన విద్యావిధానమంటే స్కూళ్లు మూయడమేనా?

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవలనే జిల్లాల వారీగా విద్యా సంబంధమైన సమాచారాన్ని విడుదల చేసింది. దాంతోపాటే 2023లో-24లో మొత్తం విద్యార్థుల నమోదు డేటా కూడా వుంది. విద్యారంగంలో ఏదో గొప్ప అభివృద్ధి వచ్చేసినట్టుగా ప్రభుత్వం చెప్పుకుంటున్న గొప్పల పస ఏమిటో ఈ సమాచారం తేల్చివేసింది. అంతకు ముందుతో పోలిస్తే 2023-24లో మొత్తం విద్యార్థుల నమోదు కోటికి పైగా తగ్గిపోయినట్టు చెబుతున్నది. 2023-24లో మొత్తం విద్యార్థుల నమోదు 24.8 కోట్లుగా వుంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 37 లక్షల మంది విద్యార్థులు తక్కువగా నమోదయ్యారు. అయితే 2018-19లో సూళ్లలో నమోదు 26.02 కోట్లుగా వుంది. తర్వాతి ఏడాది అంటే 2019-20లో ఇది 1.6 శాతం పెరిగి, 26.45 కోట్లకు చేరుకుంది. అంటే 42 లక్షల కంటే ఎక్కువ మంది అదనంగా చేరారన్నమాట. వెనక్కుపోతే 2012-13లో కూడా 26.3 కోట్ల నమోదుగా వుంది. 2012-24 మధ్య దేశ జనాభా పెరుగుదలను కూడా లెక్కలోకి తీసుకుంటే ఈ తగ్గుదల మరింత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. 2023-24లో మొత్తం విద్యార్థుల నమోదు 24.8 కోట్లుగా వుంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 37 లక్షల మంది విద్యార్థులు తక్కువగా నమోదు కావడాన్ని ఈ నివేదిక విశ్లేషించింది. 21 లక్షల మంది పురుష విద్యార్థులు తక్కువగా నమోదు కాగా సంఖ్య పదహారు లక్షల మంది విద్యార్థినులు విద్యారంగాన్ని వదిలివెళ్లిపోయినట్టు చెబుతున్నది. నమోదు సంఖ్యను లెక్కగట్టడంలో గతంకన్నా మెరుగైన పద్ధతులు తీసుకువచ్చినట్టు మంత్రిత్వశాఖ పేర్కొంటున్నది. బహుశా అంతకు ముందు సంవత్సరాలతో పోలిస్తే సంఖ్యలు తగ్గిపోవడానికి ఇది కారణమై వుండొ చ్చునంటున్నది. అయితే ఈ తగ్గుదల ఆందోళనకరమైందనీ ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆ శాఖే చెబుతున్నది. బీహార్ ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఈ తగ్గుదల అత్యధికంగా వుందని గమనించడం చాలా ముఖ్యం. 2018-19లో బీహార్‌లో 2.49 కోట్లమంది విద్యార్థులు నమోదుకాగా ఇప్పుడు 2.13 కోట్లకు తగ్గిపోయారు (అంటే 35.65 లక్షల కంటే ఎక్కువగా తగ్గారు). ఉత్తర ప్రదేశ్‌లో 2018-19లో నమోదు 4.44 కోట్లు కాగా తాజా నివేదికలో ఈసారి 28.26 లక్షల మంది తగ్గి ఇప్పుడు 4.16 కోట్లకు చేరుకున్నారు. మహా రాష్ట్రలో గతంలో 2.32 కోట్ల మంది నమోదైతే తాజా నివేదికలో ఆ సంఖ్య 2.13 కోట్లకు పడిపోయింది. ఈ నివేదిక విడుదల తర్వాత ఈ తగ్గుదలకు కారణాలేమిటనే దానిపై వేర్వేరు నిపుణులు వేర్వేరు కారణాలు ముందుకు తెస్తున్నారు. విద్యా విధానంలో మార్పులు, ఆర్థిక కడగండ్ల పెరుగుదల, స్కాలర్‌షిప్ మొత్తాలు సకాలంలో విడుదల చేయకపోవడమో ఎగవేయడమో ముఖ్య కారణాలుగా వస్తున్నాయి. బీజేపీ ప్రభుత్వం మూడేళ్ల కిందట ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం ప్రయివేటు విద్యకే పెద్దపీట వేసింది. హర్యానా వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలు ప్రయివేటు స్కూళ్లలో చేరిన విద్యార్థులకు సబ్సిడీలిచ్చి ప్రభుత్వ స్కూళ్లలో ఫీజులు పెంచాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యధిక భాగం (కాంగ్రెస్, బీజేపీ రెండింటి సర్కార్లు నడిచిన రాజస్థాన్ వంటి రాష్ట్రాలతో సహా) ప్రభుత్వ స్కూళ్లను భారీ ఎత్తున మూసివేయడం లేదా కలిపేయడం జరిగింది. అంటే పిల్లలు మరీ ముఖ్యంగా పేద కుటుంబాలకూ దళితులకూ సంబంధించిన పిల్లలు వెళ్లవలసిన స్కూళ్లు దూరమై పోయాయి. ఎంత దూరమంటే వారు వెళ్లడమే మానుకునేంత. ఇక బాలికల విషయంలో అంత దూరం ప్రయాణించడంలో భద్రతా సమస్యలు మరింత నిరుత్సాహ పరుస్తున్నాయి.2018-19 మధ్య 50 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని యు.డి.ఐ.ఎస్.సి (యుడైస్) 2022 నివేదిక పేర్కొంటున్నది. 2024లో యూపీ ప్రభుత్వం 27 వేల పాఠశాలలు మూసివేసింది. ప్రత్యేకించి బీహార్, మహారాష్ట్రలో ప్రయివేటు స్కూళ్లు ఉధృతంగా ప్రారంభమవుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో విద్యార్థుల నమోదు తగ్గడం, ఉత్తరప్రదేశ్‌లో స్కూళ్ల మూతలు చూస్తుంటే కేవలం ప్రయివేటు స్కూళ్లలో నమోదు పెరగడం ఒక్కటే సమస్యను పరిష్కరించలేదని అర్థమవుతుంది. విద్యార్థుల నమోదు పెంచడానికేగాక వారు కొనసాగేలా చూడాలన్నా ఉచిత ప్రభుత్వ విద్య అందించడం ఏకైక మార్గమని కేరళ అనుభవం మనకు నొక్కి చెబుతుంది. విద్య నాణ్యత పెంచేందుకూ అదే మార్గం. 2021-22లో కేరళలో స్థూల నమోదు నిష్పత్తి (జి.ఇ.ఆర్) 41.3 శాతంగా వుంది. జాతీయ సగటు 28.4 శాతం కన్నా ఇది చాలా ఎక్కువ. ఒక నిర్దిష్ట వయో బృందంలో ఉన్నత విద్యా భాగస్వామ్యం ఏ స్థాయిలో వుందో తెలుసుకోవడానికి జి.ఇ.ఆర్ కీలక సూచిక. తాజాగా 2023-24 నివేదికలో కూడా కేరళ నమోదు సంఖ్యలు ఎంతో ప్రోత్సా హకరంగా వున్నాయి. ఈ రాష్ట్రంలో బాలికల చేరిక అబ్బాయిలను మించి వుండటం నిజంగా ప్రశంసనీయమైన విషయం. విద్యారంగంపై ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల మెరుగుదల కోసం ప్రభుత్వం పెట్టే ఖర్చు, ఉపకార వేతనాలు సకాలంలో చెల్లించడం, స్కూళ్లలో ఆరోగ్యవంతమైన సుహృద్భావ పూర్వకమైన వాతావరణం కోసం కేటాయింపు ఇవన్నీ విద్యార్థుల నమోదు పెరగడానికి, నిలబడటానికి దోహదం చేస్తున్నాయి. యుడైస్ తాజా నివేదిక వెల్లడించే అంశాలు విద్యార్థుల సమస్యల కోణం నుంచి కూడా చూడాలి. ప్రత్యేకించి పేదలు సామాజికంగా అణగారిన వర్గాల పిల్లలు అనేక రాష్ట్రాల్లో ఎదుర్కొంటున్న పరిస్థితిని పరిశీలించాలి. చాలా స్కూళ్లలో అమ్మాయిలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు కూడా లేవని ఈ నివేదిక చెబుతున్నది. ఉన్నవాటిలో చాలా చోట్ల తలుపులు లేవు. చాలా బడుల్లో మంచినీటి సదుపాయం లేదు. అనేక స్కూళ్ల భవనాలు శిథిలావస్థలో వున్నాయి. తరగతి గదుల్లోకి వేటలుతురే రాదు. కుర్చీలు, టేబుళ్లు కూడా వుండవు. అనేక రాష్ట్రాల్లో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ఉద్యోగులు పిల్లలపై అఘాయిత్యాలకు, లైంగిక దాడులకు పాల్పడిన ఘటనలు జరిగాయి.

దేశంలో అత్యధిక చోట్ల స్కూళ్లలో కులవివక్ష సంఘటనలు లెక్కలేనన్ని జరిగాయి.విద్యారంగంలో విచారకరమైన ఈ పరిస్థితికి ఇవన్నీ కారణాలే.

చాలా రాష్ట్రాల్లో ప్రస్ఫుటంగా కనిపించే పెద్ద లోపం ఏకోపాధ్యాయ పాఠశాలలు పెద్ద సంఖ్యలో వుండటం. ఉదాహరణకు ఒకే టీచరు నాలుగు నుంచి ఆరు క్లాసులు ఇంకా ఎనిమిది క్లాసులు కూడా చూసుకునే పరిస్థితి వుంది. ప్రభుత్వ నివేదికల ప్రకారం 2023-24లో భారత దేశంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 1,10,971 వున్నాయి. ఇలాంటి పాఠశాలల్లో 89 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే వున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, గోవా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా వున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో ఏకోపాధ్యాయ పాఠశాలలు అధికంగా వుండగా కేరళలో కూడా కొన్ని వున్నాయి. కాని వాటిలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ. హిమాచల్ ప్రదేశ్‌లో ఏకోపాధ్యాయ పాఠశాలల్లో 20 మంది కన్నా తక్కువగా పిల్లలున్నారు. కేరళలోనైతే వాటిలో సగటున పదిమంది పిల్లలున్నారు. నిజానికి కేరళలో ఏకోపాధ్యాయ పాఠశాలలు అతి తక్కువగా వుండగా వాటిలో పిల్లల సంఖ్య కూడా దేశంలోకెల్లా తక్కువగా వుంది. సగటున ఒక ఏకోపాధ్యాయ పాఠశాలలో 70, బీహార్‌లోనైతే 96 మంది పిల్లలు వున్న పరిస్థితితో పోలిస్తే ఇది చాలా మెరుగు. అందువల్ల ఇక్కడ ప్రభుత్వ తాజా నివేదికలో ఆందోళన కలిగించేది పిల్లల నమోదు తగ్గిపోవడం ఒక్కటే కాదు. పాఠశాలల్లో వసతులు అధ్వాన్నంగా వుండటం, చాలా స్కూళ్లలో బోధనా ప్రమాణాలు కూడా దారుణంగా వుండటం. ఈ విషయంలోనూ కేరళ పరిస్థితి చాలా మెరుగ్గా వుంది. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సింది ఏమంటే కేరళలో ప్రభుత్వ పాఠశాలల్లో పారాటీచర్లు, కాంట్రాక్టు టీచర్ల నియామకమే లేదు. అక్కడ టీచర్ల ఉద్యోగాలు పర్మనెంటు పోస్టులు. వారు తమ బోధనా నైపుణ్యాన్ని బోధనా పద్ధతులను నిత్యం మెరుగు పర్చుకుంటుంటారు. ఆ ప్రక్రియపై పర్యవేక్షణా నిరంతరంగా సాగుతుంటుంది. దీంతో పోలిస్తే యూపీలో 24 వేల మంది కాంట్రాక్టు పద్ధతిలో ఆదేశాల ఉపాధ్యాయులు వున్నారు.

# నీటిపారుదల రంగం పారదర్శకంగా ఉండాలి

తెలంగాణ నీటిపారుదల శాఖా పారదర్శకంగా పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ప్రాజెక్ట్ ల పురోగతి పై పర్యవేక్షణ పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన నీటిపారుదల శాఖాధికారులకు సూచించారు. నిర్దేశించిన పనులలో ఆలసత్వం చూపిస్తే సహించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను సున్నితంగా విమర్శించారు.ఈ నెల 18,19 తేదీలలో రాజస్థాన్ లో జరగనున్న అఖిల భారత నీటిపారుదల మంత్రుల సదస్సుతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎస్.ఎల్.బి.సి,డిండి లతో పాటు వివిధ ఎత్తిపోతల పథకాల పురోగతి తో పాటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై శనివారం రోజున జలసౌధ లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు ఆడిత్యా దాస్ నాధ్,ఇ. ఎన్.సి అనిల్ కుమార్ సి.ఇ లు కే. శ్రీనివాస్, అజయ్ కుమార్,రమేష్ బాబు,శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజస్థాన్ లో జరగనున్న జాతీయ స్థాయి నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో రాష్ట్రం నీటిపారుదల రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు,డిజిటల్ మానిటరింగ్ తో పాటు ఆధునిక నీటి నిర్వహణ పై అనుసరిస్తున్న విధానాలపై సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు.అంతే కాకుంటా మైక్రో ఇరిగేషన్ అమలు తీరుపై జాతీయ స్థాయిలో గణాంకాలతో ప్రదర్శించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. ప్రాజెక్ట్ లలో పూడిక తీత ఇతర రాష్ట్రాలకు మార్గదర్శనం అయ్యేలా దిశా-నిర్దేశం చేసునున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన నీటి పాలన విధానాలు, తక్కువ వ్యయంతో అధిక ఆయకట్టు విస్తరణ, ఇంకా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడం వంటి అంశాలపై ప్రధానంగా ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో గరిష్ట ఆయకట్టును విస్తరించడంపై కట్టుబడి ఉందని ఆయనస్పష్టం చేశారు. తక్కువ పెట్టుబడితో అధిక నీటి పారుదల ప్రయోజనాలను అందించగల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆయన ఆదేశించారు. మునుపటి ప్రభుత్వం అధిక ఖర్చు చేసినా పరిమిత ఫలితాలనే సాధించిందని ఆయన గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడం ద్వారా అదనంగా 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుందని ఆయన వివరించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కాల్వ, దిండీ, పాలమూరు-రంగారెడ్డి, దేవాదుల, ఇంకా పలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులు సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కఠినమైన గడువులు విధించాలని, ఎందుకంటే ఈ ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు సాగునీరు అందించడం సులభతరమౌతుందన్నారు. అదే విధంగా, నీటి పారుదల పనుల పర్యవేక్షణను మరింత మెరుగుపరచి, పారదర్శకత, సమర్థత పెంచాల్సిన అవసరం ఉందని, పనుల ఆలస్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లో నిర్వహించనున్న జాతీయ సదస్సు రాష్ట్రాల నీటి పారుదల మంత్రులను, కేంద్ర ప్రభుత్వ విధానకర్తలను, నీటి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురానుందన్నారు. ఈ సదస్సులో నీటి పాలనను బలోపేతం చేయడం, నీటి నిల్వలను మెరుగుపరచడం, నీటి పారుదల సామర్థ్యాన్ని పెంచడం వంటి ముఖ్య అంశాలపై చర్చలు జరుగనున్నాయన్నారు. తెలంగాణ ఈ సదస్సులో నీటి పారుదల రంగంలో తీసుకున్న సంస్కరణలు, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, ఆధునిక నీటి నిర్వహణ విధానాలను ప్రదర్శించనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో తెలంగాణలో నీటి నిల్వలను పెంచడం గురించి ప్రత్యేక చర్చ జరిగింది. ఆనకట్టల సమర్థవంతమైన నిర్వహణ, నదుల అనుసంధానం, భూగర్భజల భద్రత విధానాలు భవిష్యత్తులో నీటి భద్రతను పెంచడంలో కీలకమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో ప్రధాన ఆనకట్టల వినియోగంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ తీరును వివరించే సమాచారాన్ని కూడా అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నీటి వినియోగ సామర్థ్యం గురించి మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. రైతులు నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు మైక్రో-ఇరిగేషన్ (డ్రిప్ ఒ స్ప్రింక్లర్) విధానాలను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు అమలైన మైక్రో-ఇరిగేషన్ పద్ధతుల గణాంకాలను సేకరించి, వాటిని జాతీయ సదస్సులో ప్రదర్శించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అదనంగా, తెలంగాణ ప్రభుత్వం నదుల పరిరక్షణ, వరద మైదానాల నిర్వహణ, అవక్షేపణ నియంత్రణ లో తీసుకుంటున్న చర్యలను జాతీయ వేదికపై వివరించాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పూడిక తీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇతర రాష్ట్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచే విధంగా వాటిని వివరించాలనీ ఆయన ఆదేశించారు. సదస్సు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను మంత్రి జారీ చేశారు. తెలంగాణ ప్రదర్శనను గణాంకాలతో, దృశ్యరూపాలతో, విజయవంతమైన కేస్ స్టడీలతో పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర సహాయం, నిధుల పెంపుదలకు, రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టులకు మరింత సహకారం పొందేందుకు ఈ సమావేశం కీలకంగా మారనుందని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తక్కువ వ్యయంతో గరిష్ట సాగునీటిని అందించడంపై దృష్టి సారిస్తూ, సమర్థవంతమైన నీటి వనరుల నిర్వహణకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ జాతీయ సదస్సులో తెలంగాణ నీటి పారుదల వ్యూహాన్ని దేశవ్యాప్తంగా ప్రదర్శించేందుకు గొప్ప వేదిక కానున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ



న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన శరవేగంగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా ఆయన శనివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, తాజా పరిణామాలపై ఆయన రాహుల్‌లో చర్చలు జరిపారు. రాష్ట్రంలో విజయవంతంగా జరిగిన కులగణన సర్వే గురించి సిఎం, రాహుల్‌కు వివరించారు. సూర్యాపేటలో జరగబోయే భారీ బహిరంగ సభకు, మెదక్‌లో జరిగే ఎస్సి వర్గీకరణ సభకు హాజరుకావాల్సిందిగా రేవంత్, రాహుల్‌ను కోరారు. మరికాసేపట్లో రేవంత్ ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే, వేణుగోపాల్‌తో సమావేశం కానున్నారు.

## బర్డ్ ఫ్లూ మనుషులకు సోకిందనేది వదంతులే.. మంత్రి సత్యకుమార్

అమరావతి ఫిబ్రవరి 15 : బర్డ్ ఫ్లూ మనుషులకు సోకిందనేది వదంతులేనని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గులియన్ బారీ సింద్రోమ్ పై నిరంతరం సమీక్షిస్తున్నామని మంత్రి తెలిపారు. జిబిఎస్ పై ఆందోళన వద్దని అన్నారు. ఈ సందర్భంగా అనంతపురంలో సత్య కుమార్ మీడియాతో మాట్లాడారు. వ్యాక్సిన్ల కోసం ఇండెంట్ కూడా పెట్టామని చెప్పారు. కూటమి నేతల మధ్య ఎలాంటి అంతరాలు లేవని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు.

## ప్రజాస్వామ్య భారత్ లో తాము అద్భుతంగా జీవిస్తున్నాము

### భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉంది

### జర్మనీలో మ్యూనిచ్ భద్రత మహాసభ లో విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్

న్యూ డిల్లీ ఫిబ్రవరి 15 : భారత్ ప్రజాస్వామ్య దేశమని, ఇక్కడ తాము అద్భుతంగా జీవిస్తున్నామని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. వోటింగ్‌లో పాల్గొని ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తాను వోటు హక్కు వినియోగించుకున్నానని జైశంకర్ చెబుతూ తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. జర్మనీలోని మ్యూనిచ్ నగరంలో 61వ మ్యూనిచ్ భద్రత మహాసభ జరుగుతోంది. ఆ మహాసభలో పాల్గొన్న జైశంకర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యం కష్టాల్లో కూరుకుపోయిందా అన్న ప్రశ్నకు సమాధానంగా ఆ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని ఆయన చెప్పారు.భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉందని మంత్రి తెలియజేశారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఎటువంటి వివాదాలూ ఉండవని జైశంకర్ చెప్పారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని ఒక సెనేటర్ వ్యాఖ్యానించారు. దీనికి జైశంకర్ సమాధానం ఇస్తూ, ప్రజాస్వామ్య భారత్ దాదాను 80 కోట్ల మందికి పోషకాహార సహాయం అందజేస్తోందని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థంగా పని చేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయనే విషయాన్ని మాత్రం అంగీకరిస్తున్నానని ఆయన చెప్పారు. అన్ని ప్రాంతాల్లో దీనిని ఒకే విధంగా పరిగణనలోకి తీసుకోరాదని ఆయన అన్నారు. భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశం అని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో రాజకీయ నిరాశావాదం ప్రబలంగా ఉందన్న వాదనలను జైశంకర్ ఖండించారు.

## కుంభమేళాకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం..10 మంది మృతి

లక్నోఫిబ్రవరి 15 : ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో శుక్రవారం రాత్రి బొలెరో వాహనం వేగంగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో బొలెరో లోని భక్తుల్లో పది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 19 మంది గాయపడ్డారు. మృతుల్లో ఈశ్వరీ ప్రసాద్ జైస్వాల్, సంతోష్ సోని, భాగీరథి జైస్వాల్, సోమనాథ్, అజయ్ బంజరే, సౌరభ్ కుమార్ సోని,గంగా దాస్ వర్మ, శివరాజ్‌పుత్, దీపక్‌వర్మ, రాజుసాహు ఉన్నారు. వీరంతా ఛత్తీస్‌గఢ్ కోర్బా జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ప్రయాగ్‌రాజ్ నుంచి మీర్జాపూర్ వెళ్లే హైవేపై ఈ ప్రమాదం జరిగింది.పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు.భక్తులు మధ్యప్రదేశ్ లోని రాజ్‌గఢ్ జిల్లాకు చెందిన వారు . వారణాసి వెళ్లడానికి సిద్ధమయ్యారు. గాయపడిన వారిని రామ్‌నగర్‌లో ని పీహెచ్‌సిలో చేర్చారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించి మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. గాయపడిన వారికి తక్షణ వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు.

## భారత్‌కు ఎఫ్35 యుద్ధ విమానాలు

### అంగీకారాన్ని ప్రకటించిం అమెరికా అధ్యక్షుడు ట్రంప్



వాషింగ్టన్ ఫిబ్రవరి 15 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచి భారతదేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత్ అమెరికాల మధ్య వాణిజ్య, దౌత్య సంబందాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు వీరి చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఆ తరువాత వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత దేశ ఇంధన భద్రతను నిర్ధారించడానికి, చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి పెడతామని ప్రధాని మోడీ అన్నారు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్షం " అని మోడీ తెలిపారు. ఈమేరకు పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందం అతి త్వరలో వస్తుందని ఆశిస్తున్నారు.

## మహాత్మగాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి ఫిబ్రవరి 15 : సంత్ సేవాలాల్ ఎపిలో పుట్టిన ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ సేవ చేశారని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మగాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ అహింస సిద్ధాంతం బోధించారని తెలియజేశారు. ఈనాడు మనం ఆచరిస్తున్న ఆర్థిక విధానాలు ఆయన అప్పుడే బోధించారని, సంత్ సేవాలాల్ మార్గంలో ప్రయాణిస్తే అందరికి మేలు జరుగుతుందని సిఎం చెప్పారు. అందరి మనోభావాలను కాపాడుతూనే కూటమి సర్కారు పనిచేస్తుందని అన్నారు. పేదలు, ప్రత్యేకంగా గిరిజనులకు సేవ చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని వెల్లడించారు. గిరిజనుల్లోని వెనుకబాటును తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజన చట్టాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని పేర్కొన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ అనే సిద్ధాంతాలతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, తండాల నుంచి ఎంతో మందిని రాజకీయంగా ప్రోత్సహించామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# కర్నూలులో ప్రైవేట్ గోల్డ్ మైనింగ్

కర్నూలు, ఫిబ్రవరి 15, ఏపీలో తొలి ప్రైవేట్ గోల్డ్ మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు కానుంది. కర్నూలు జిల్లాలోని జొన్నగిరి ప్రాంతంలో ఈ బంగారం మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 18వ తేదీన ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుంది. ఈ ప్లాంట్ కోసం జియోమైసూర్ అండ్ డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ రెండేళ్ల నుంచి పైలెట్ ప్రాజెక్టు పనులు చేపట్టాయి. ఎట్టకేలకు త్వరలోనే ఈ ప్లాంట్ ద్వారా కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఇక జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్లాంట్ కోసం ఏపీ ప్రభుత్వం ఈ నెలలోనే ప్రజాభిప్రాయాన్ని సేకరించనుంది. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత పర్యావరణ అనుమతులు లభిస్తే.. మూడు నెలల్లోగా ఈ ప్లాంట్ నుంచి బంగారం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరోవైపు ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 750 కేజీల బంగారం ఉత్పత్తి చేయాలని ఈ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. 1994లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లాలో బంగారం నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. అనంతరం ఈ బంగారం తవ్వితీసేందుకు ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించారు. అయితే భారీగా పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందనే కారణంతో ప్రైవేట్ కంపెనీలు ముందుకు రాలేదు. ప్రాథమిక అధ్యయనాలు జరపడానికి కూడా భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందనే కారణంతో వెనకడుగు వేశాయి. అయితే 2005లో కేంద్రం మైనింగ్ లీజ్ ప్రక్రియను సులభతరం చేసింది. ఓపెన్ లైసెన్సింగ్ పాలసీ తెచ్చింది. అనంతరం మరోసారి ప్రైవేట్ కంపెనీలను ఆహ్వానించారు. ఈ క్రమంలోనే బెంగళూరుకు చెందిన జియోమైసూర్ సర్వీసెస్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. 2013లో జొన్నగిరి మండలంలో ట్రయల్స్ జరిపేందుకు ప్రాథమిక అనుమతి సంపాదించింది. అయితే పైలెట్ ప్రాజెక్టు చేపట్టేందుకు కావాల్సిన అన్ని అనుమతులు పొందడానికి సుమారు పదేళ్లు పట్టింది. జియోమైసూర్ సర్వీసెస్ లిమిటెడ్‌లో భాగస్వామిగా ఉన్న డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కూడా ఈ ప్రక్రియలో భాగం పంచుకుంది. అనంతరం 1500 ఎకరాల భూమిని లీజుకు తీసుకున్నారు. అలాగే తుగ్గలి, మద్దికెర మండలాల్లో 750 ఎకరాల భూమిని కొనుగోలు చేసి.. 2021లో పైలెట్ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ఒక చిన్న ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకుని బంగారం వెలికితీత పనులు ప్రారంభించారు. సుమారు రెండేళ్ల పాటు పైలెట్ ప్రాజెక్టు పనులు చేపట్టిన తర్వాత ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా వాణిజ్యపరమైన కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు.

# కార్యకర్తల వద్దకు వెళ్లేందుకు జగన్ సంకోచం

విజయవాడ, ఫిబ్రవరి 15, చంద్రబాబు పాలన మోసాలను అందరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని జగన్మోహన్ రెడ్డి తాను సమావేశం అయ్యే..తనతో సమావేశం అయ్యే వైసీపీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అందరూ ప్రజల్లోనే ఉండాలని చెబుతున్నారు. అయితే జగన్ మాత్రం ప్రకటించిన కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేందుకు సిద్ధంగా లేరు. కొద్ది రోజుల కిందట జగన్ " కార్యకర్తలతో జగనన్న – భవిష్యత్ కు దిశానిర్దేశం" పేరుతో కార్యక్రమాన్ని ప్రకటించారు. సంక్రాంతి అయిపోగానే కార్యకర్తల వద్దకు వస్తానని చెప్పారు. అందర్నీ కలుస్తానని వివరించారు. జగన్ చెప్పిన తీరుతో కార్యకర్తలు చాలా మంది ఆయన నిజంగానే వస్తారనుకున్నారు. కానీ జగన్ ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీని పునర్ నిర్మాణం చేసుకోవాల్సిన పరిస్థితుల్లో జగన్.. జిల్లాల అధ్యక్షుల్ని నియమించే ప్రయత్నం చేశారు. అయితే నియమితులైన చాలా మంది అట్టహాసంగా ప్రమాణం చేశారు కానీ ఎవరూ యాక్టివ్ గా లేరు. కింది స్థాయి వరకూ పార్టీని నిర్మాణం చేయాలని జగన్ అనుకుంటున్నారు. కానీ ఇప్పటి వరకూ ఓ లేయర్ లో కూడా పార్టీ నాయకత్వాన్ని సిద్ధం చేయలేదు. అదే సమయంలో సిక్కోలు నుంచి చిత్తూరు వరకూ చాలా మంది సీనియర్ నేతలు సైలెంట్ గా ఉన్నారు. వారు సహకరించకపోతే కార్యకర్తలతో సమావేశాలు ఫెయిలయ్యే ప్రమాదం ఉంది. వైఎస్ జగన్ పులివెందుల నియోజకవర్గానికి వెళ్లినప్పుడు కార్యకర్తలను కలవడానికే తంటాలు పడుతున్నారు. వచ్చిన వారంతా బిల్లులు సారూ అంటున్నారు. కోట్లు ఖర్చు పెట్టి పనులు చేశారు కానీ ఇప్పుడు బిల్లులు రావడం లేదు. మరో వైపు పార్టీని నమ్ముకుని బెట్టింగులు కాసి నష్టోయామని ఆదుకోవాలని చాలా మంది అడుగుతున్నారు. వీరు ప్రతి నియోజకవర్గంలోనూ ఉంటారని ఇలాంటి వారు చేసే అలజడితో మీడియా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుందని అది పార్టీకి మరింత డ్యామేజీ చేస్తుందన్న ఉద్దేసంతో జగన్ ఆగిపోయారని అంటున్నారు. జగన్ ఎంతో కొంత సాయం చేస్తారని కార్యకర్తల నుంచి ఇఎక్స్ పెక్టేషన్స్ ఉంటాయి. వాటిని తగ్గించిన తర్వాత జగన్ జనంలోకి వెళ్లేలా ప్లాన్ చేసుకుంటున్నారని అంటున్నారు . అధికారం వచ్చిన ఐదేళ్లలో జగన్ కార్యకర్తలను పట్టించుకోలేదని ఇటీవల అంగీకరిస్తున్నారు. జగన్ 2.0లో కార్యకర్తల కేసమే పని చేస్తానంటున్నారు. అయితే ఈ ప్రకటనకు అంత కదలిక లేదని వైసీపీ వర్గాలు అంచనాకు వచ్చాయి. మరో వైపు ప్రభుత్వంపై ఎంతో కొంత అసంతృప్తి ప్రజల్లో ప్రారంభమైతే.. జగన్ పర్యటనలకు స్పందన కనిపిస్తుందని భావిస్తున్నారు. అయితే జగన్ పాలనపైనే ఇప్పటికే విస్తృత ప్రచారం జరుగుతూండటంతో వైసీపీ నేతలు కూడా మండిపడుతున్నారు. వైసీపీ పాలనలో ఏదో జరిగిందని కూటమి ప్రభుత్వం నమ్మించే ప్రయత్నం చేస్తోందని ..దాన్ని తిప్పికొట్టాలని జగన్ పార్టీ నేతలకు అంటున్నారు. అంటే ప్రజలు ఇంకా కూటమి చెప్పేదే వింటున్నారి.. ఆ పరిస్థితి మారే వరకూ ఎదురుచూడటం మంచిదని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. మొత్తంగా జగన్ కార్యకర్తల్లోకి వెళ్లే అంశంపైనా ముందూ వెనుకాడుతున్నారు.

# వంశీ తర్వాత కొడాలి నాని



విజయవాడ, ఫిబ్రవరి 15, తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ లో ఉండే మొదటి పేర్లలో కొడాలి నాని, వల్లభనేని వంశీ పేర్లు ఉంటాయి. ఈ ఇద్దరు మాజీ తెలుగుదేశం పార్టీ నేతలు రాజకీయం చేయలేదు. వ్యక్తిగత శత్రుత్వం పెంచుకుంది. రాజకీయాల్లో మాట్లాడకూడని మాటల్ని మాట్లాడారు. చంద్రబాబును, ఎన్టీఆర్ కుటుంబాన్ని ఘోరంగా అవమానించారు. చంద్రబాబును మానసికంగా దెబ్బతీయడానికి వైసీపీ అధినేత పన్నిన వ్యూహం అదని వైసీపీ వర్గాలు చెబుతాయి కానీ టీడీపీకి మాత్రం వారిద్దరూ మోస్ట్ వాంటెంట్ టార్గెట్ అయ్యారు. అయితే ఎన్నికల్లో ఇద్దరు భారీ తేడాతో ఓడిపోయి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కనిపించను కూడా కనిపించడం లేదు. తెర వెనుక రాజకీయం చేస్తున్నారు. దీంతో వంశీ దొరికిపోయారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి, కార్లు తగులబెట్టడం వంటివి అప్పట్లో సంచలనం సృష్టించాయి. వల్లభనేని వంశీ దగ్గరుండి ఆ దాడిని మానిటర్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసును వైసీపీ హయాంలో నామమాత్రంగా నమోదు చేయడమే కాకుండా టీడీపీ నేత అయిన పట్టాభిపైనే కేసులు పెట్టి జైలుకు పంపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన సీసీ ఫుటేజీ ఆధారంగా కేసులు పెట్టారు. సత్యవర్ధన్ అనే టీడీపీ ఆఫీసులో పని చేసే ఉద్యోగి ఫిర్యాదులో అట్రాసిటీ కేసులు పెట్టారు. ఈ కేసులో వంశీ ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. అయితే అసలు కేసే లేకుండా చేసేందుకు సత్యవర్ధన్ ను ట్రాప్ చేసి.. కోర్టులో నేరుగా వాంగ్మూలం ఇప్పించడంతో టీడీపీని రెచ్చగొట్టినట్లయింది. వెంటనే .. అసలేం జరిగిందో ఆరా తీసి.. పోలీసులు వంశీని అరెస్టు చేసేశారు. మామూలుగా జోక్యం చేసుకోకుండా ఉంటే పోలీసులు తొందరపడేవారు కాదేమో కానీ.. చాన్స్ ఇవ్వడంతో అరెస్టు కావాల్సి వచ్చింది. తర్వాత కొడాలి నాని అనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. వంశీ కంటే ఎక్కువగా కొడాలి నాని పై టీడీపీ క్యాడర్ కు కోపం ఉంది. ఆయనపై గుడివాడలో పలు కేసులు నమోదయ్యాయి. అరెస్టు చేయాలనుకుంటే పెద్ద విషయం కాదు. కానీ కొడాలి నాని ఎక్కడ ఉన్నారో బయటకు తెలియడం లేదు. అరెస్టు విషయంలో కక్ష సాధింపులు అనే మాట రాకుండా ఉండేందుకు ప్రభుత్వం కూడా సరైన సమయం కోసం చూస్తోంది. కొడాలి నాని కూడా తెర వెనుక ఏదైనా రాజకీయాలు చేస్తూంటే.. ఆయనను కూడా పట్టేసుకుని అరెస్టులు చేసే అవకాశాలు ఉన్నాయి. వైసీపీ ఓడిపోవడానికి ప్రధాన కారకుల్లో వైసీపీ నేతలు కూడా వంశీ, కొడాలి నాని పేరు చెబుతారు. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి వైసీపీపై ప్రజల్లో అసహ్యం పెరిగేలా చేశారని అంటారు. అందుకే వీరి అరెస్టు విషయంపై వైసీపీ క్యాడర్ లో ఎలాంటి స్పందన లేదు. కొంత మంది నేతలు మాత్రం ప్రెస్‌మీట్లలో ఖండించారు. అధినేత జగన్మోహన్ రెడ్డి నుంచి మాత్రం ఎలాంటి ఖండన ప్రకటన రాలేదు. అన్యాయం అని ట్వీట్ కూడా చేయలేదు. దీంతో వంశీ విషయంలో జగన్ సపోర్టు ఉండదని భావిస్తున్నారు. పార్టీ పరంగా సపోర్టుగా కొంత మంది నేతలు మాట్లాడుతున్నారు. కానీ అధ్యక్షుడు వెంటనే స్పందించకపోవడం వంశీకి ఇబ్బందే. రేపు కొడాలి నానీకి ఇదే పరిస్థితి ఎదురయితే.. వారు రాజకీయంగానే కాదు.. వ్యక్తిగతంగానూ నష్టపోయినట్లే.

# పవన్ కోసం బీజేపీ సైన్యం

తిరుపతి, ఫిబ్రవరి 15, కేరళ నుంచి తమిళనాడుకు వెళ్లిన పవన్ కళ్యాణ్ పలు ఆలయాలను సందర్శిస్తున్నారు. మొదట స్వామిమలై శ్రీ స్వామినాథస్వామి వారిని దర్శించుకున్నారు. తర్వాత కుంభకోణంలోని ఆది కుంభేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రపీఠేశ్వరి అమ్మవారికి అర్చనలు చేశారు. శ్రీ అగస్త్య కుంభముని ధ్యాన పీఠాన్ని సందర్శించారు. కుంభేశ్వరాలయ దర్శనానికి ఎవరు వచ్చినా మొదట ఆది గణపతి దర్శనం తర్వాతే మూల విరాట్ దర్శించాలన్న నియమం ఉంది. ఆలయ సంప్రదాయం మేరకు పవన్ కళ్యాణ్ ఆదివినాయగర్ ని మొదట పూజిచారు. ఆదికుంభేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత భాంఢం ఆకారంలో ఉన్న శివలింగ విశిష్టతను పవన్ కళ్యాణ్ కి అర్చకులు వివరించారు. అమృతం, ఇసుక కలిసి ఉద్భవించిన ఈ లింగానికి అభిషేకాలు నిర్వహించరు. అందుకే విశిష్ట పూజలు నిర్వహించారు. పంచ హారతులు ఇచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆది కుంభేశ్వరాలయంలో స్వామి వారికి ఎడమవైపు వెలసిన పార్వతీదేవి అవతారం మంగళనాయకి అమ్మాన్. అమ్మవారిని మంత్రపీఠేశ్వరిగానూ కొలుస్తారు. 72 కోట్ల మంత్రాల శక్తి అమ్మవారిలో నిక్షిప్తమై ఉండడం వల్ల అమ్మవారికి ఆ పేరు వచ్చింది. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా పవన్ కళ్యాణ్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆది కుంభేశ్వరాలయ ప్రాంగణంలో ఉన్న మరో విశిష్ట ప్రదేశం శ్రీ అగస్త్య ధ్యాన పీఠ మందిరం. అమ్మవారి దర్శనానంతరం పవన్ కళ్యాణ్ ప్రధాన ఆలయానికి నైరుతి దిశలో ఉన్న ఈ ధ్యానపీఠాన్ని సందర్శించారు. ఈ ప్రాంతంలో కూర్చుంటే తెలియకుండానే ధ్యాన ముద్రలోకి వెళ్లిపోతారని ధ్యాన మందిర విశిష్టతను అర్చకులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. అంతకు ముందు ఆలయ ఆస్థాన గజం మంగళంతో కలసి అర్చకులు, అధికారులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు స్వాగతం పలికారు. ఆలయ ఆస్థాన ఏనుగుకు అరటి పళ్లు అందించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. నాలుగు సంవత్సరాలుగా శ్రీ అగస్త్య మహా ముని ఆలయం, స్వామిమలై శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర క్షేత్ర దర్శనం కోసం వేచి చూస్తున్నానని, ఇప్పటికి ఆ మురుగన్ అనుగ్రహం లభించడంతో క్షేత్ర దర్శనం చేసుకోవడానికి వచ్చినట్టు పవన్ కళ్యాణ్ తెలిపారు. రాజకీయ అంశాల గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆలయాల్లో రాజకీయాలు వద్దు అంటూ సున్నితంగా బదులిచ్చారు. స్వామిమలై, కుంభకోణం సందర్శనకు విచ్చేసిన పవన్ కళ్యాణ్ గారికి భారతీయ జనతా పార్టీ తమిళనాడు శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పూల మాలలు, శాలువాలతో బీజేపీ నాయకులు సత్కరించారు. బాణసంచా పేల్చి సంబరాలు చేశారు. తిరుచెందూరు క్షేత్రానికి వెళ్లి అరుల్మిగు సుబ్రహ్మణ్య స్వామి వారిని దర్శించుకుంటారు

# ఒక నాని జంప్... మరో ఇద్దరు సంగతేంటీ...

ఏలూరు, ఫిబ్రవరి 15, ఏపీలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. ఎవరు.. ఎప్పుడు.. ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి నెలకొందవి. ముఖ్యంగా వైసీపీ నుంచి వలసలు జోరందుకుంటున్నాయి. ఇప్పటికే ఆ పార్టీకి చాలామంది నేతలు దూరంగా ఉన్నారు. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు. అధినేత వ్యవహారశైలి మారకుంటే కష్టమని భావించి వలస పోతున్నారు. త్రిమూర్తుల నానిలో ఒకరు సైకిల్ ఎక్కేశారు. మరో ఇద్దరు మాటేంటి? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఏపీలో అధికారం పోయిన తర్వాత వైసీపీ నేతలు తలో దిక్కు చెదిరిపోతున్నారు. వైసీపీ త్రిమూర్తులుగా చెప్పుకునే వారిలో ముగ్గురు నానీలు ఉండేవారు. ఆళ్లనాని, పేర్ని నాని, కొడాలి నాని. వైసీపీ హయాంలో ముగ్గురు మంత్రులుగా కొనసాగారు. ఆ తర్వాత ఇద్దరు జగన్ కేబినెట్ నుంచి డ్రాపయ్యారు. మొన్నటి ఎన్నికల తర్వాత ఆ ముగ్గురు తలో దిక్కు చెదిరిపోతున్నారు. ముందుగా బయటకు వచ్చేశారు ఏలూరుకి చెందిన ఆళ్ల నాని. వైసీపీ అధికారం పోయిన మూడునెలలకే ఆయన ఆ పార్టీ రాజీనామా చేశారు మాజీ మంత్రి ఆళ్ల నాని. ఆ తర్వాత ఆయన చూపు టీడీపీపై పడింది. ఆళ్ల నాని రాకను ఆ జిల్లాకు చెందిన కొందరు టీడీపీ నేతలు వ్యతిరేకించారు. ఆయన వస్తే ఊరుకునేది లేదని తెగేసి చెప్పారు. ఆ జిల్లా పరిణామాలపై ఫోకస్ చేసింది టీడీపీ హైకమాండ్. అక్కడి నుంచి నివేదికలు తెచ్చించుకుని జిల్లా నేతలతో మంతనాలు సాగించింది. చివరకు నేతలంతా కూల్ అయ్యారు. ఈ క్రమంలో గురువారం సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సైకిల్ కండువాను మెడలో వేసుకున్నారు ఆళ్ల నాని. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వెస్ట్ గోదావరి జిల్లాలతో సమావేశం అయ్యారు. పార్టీలో ఎలాంటి విభేదాలు లేకుండా నేతలంతా కలిసి పని చేయాలని సూచన చేశారట ముఖ్యమంత్రి. కార్యకర్తల మధ్య సమస్యలు ఏమాత్రం పెద్దది కాకుండా మీరే పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్టు అంతర్గత సమాచారం. నేతలందరికీ పార్టీ న్యాయం చేస్తుందని చెప్పకనే చెప్పారు. ఆళ్ల నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. వైసీపీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం, ఆరోగ్యశాఖ మంత్రిగా ఆయన పని చేశారు. ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన, మారిన రాజకీయాల పరిణామాల నేపథ్యంలో సభ్యత్వానికి, పార్టీకి మూడు నెలల కిందట రాజీనామా చేసిన విషయం తెల్సిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏలూరు నియోజకవర్గంలోని వైసీపీ నేతలంతా విడతల వారీగా టీడీపీలో చేరిపోయారు. జెడ్పీ ఛైర్మన్, ఆమె భర్త, కార్పొరేటర్లు ఇలా అందరూ సైకిల్ ఎక్కేశారు. చివరకు మాజీ మంత్రి ఆళ్ల నాని వంతైంది. ఆయనకు పార్టీలో ఎలాంటి బాధ్యతలు సీఎం చంద్రబాబు అప్పగిస్తారనేది ఆసక్తిగా మారింది. ఇక వైసీపీ మరో ఇద్దరు నానిలు ఉన్నారు. ఒకరు పేర్ని నాని కాగా, మరొకరు కొడాలి నాని. టీడీపీ వీరిద్దరు బద్ధ శత్రువులు. ఒకరు డైరెక్ట్ గా సైకిల్ పార్టీని టార్గెట్ చేస్తే.. మరొకరు ఇండైరెక్ట్ గా చేశారు. రేషన్ బియ్యం వ్యవహారంలో ఒకరు చిక్కుకున్నారు. మరొక నాని రూటు ఎటువన్నది ఆసక్తికరంగా మారింది. ఏమో రేపటి రోజున వీరిద్దరు బీజేపీలో చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# శ్యామల కామెంట్స్... షర్మిలకు సపోర్టేనా

నెల్లూరు, ఫిబ్రవరి 15, బ్రహ్మ ఆనందం సినిమా రిలీజ్ సంధర్భంగా మెగాస్టార్ చిరంజీవి సరదాగా పలు కామెంట్స్ చేశారు. తన ఇంటిలో తనకు లేడీస్ హాస్టల్ వార్డెన్ అనే ఫీలింగ్ వస్తుందని మెగాస్టార్ అన్నారు. తమ వారసత్వాన్ని కొనసాగించేందుకు వారసుడిని ఇవ్వాలని, రామ్ చరణ్ కు చెప్పినట్లు తన మదిలో మాట సరదాగా మెగాస్టార్ చెప్పారు. ఈ కామెంట్స్ కాస్త వివాదంగా మారాయి.

మెగాస్టార్ చేసిన కామెంట్స్ పై వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల స్పందించారు. కుమారులే వారాసులవుతారా? కుమార్తెలు వారసులు కారా అంటూ శ్యామల ప్రశ్నించారు. అంతటితో ఆగక, కోడలు ఉపాసన అన్ని రంగాలలో రాణిస్తూ వారసత్వాన్ని అందిపుచ్చుకోలేదా అంటూ శ్యామల ప్రశ్నించారు. శ్యామల కామెంట్స్ ని బట్టి కుమార్తెలు కూడా వారసులవుతారని ఆమె అభిప్రాయం. ఈ కామెంట్స్ సెగ నేరుగా మాజీ సీఎం జగన్ కు తగిలాయని సోషల్ మీడియా కోడై కూస్తోంది. వైఎస్ జగన్ ఆమె సోదరి వైఎస్ షర్మిళ మధ్య ఆస్తి తగాదాలు ఉన్న విషయం అందరికీ తెల్సిందే. ఇటీవల ఆస్తి తగాదాలు వెలుగులోకి రాగా, పరస్పర విమర్శల జోరు సాగింది. షర్మిళ తన మాటలతో జగన్ పై అస్త్రాలు సంధించగా, జగన్ కూడా అదే రీతిలో స్పందించారు. కన్నతల్లిపై కేసు పెట్టారని, ఇదేనా తల్లికి ఇచ్చే గౌరవం అంటూ షర్మిళ ఫైర్ అయ్యారు. తనపై సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టించిన ఘనత కూడా అన్నదే అంటూ సంచలన కామెంట్స్ చేశారు. వీరి ఆస్తుల వివాదం బాగా ముదిరి, చివరకు న్యాయస్థానాలకు చేరింది. ప్రస్తుతం ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. జగన్ జైలుకు వెళ్లిన సమయంలో షర్మిళ.. వైసీపీ బలోపేతానికి చేసిన కృషి అందరికీ తెలిసిందే. ఓదార్పుయాత్ర కొనసాగించి పార్టీకి బూస్ట్ ఇచ్చారని క్యాడర్ చెబుతుంటారు. అయితే వైసీపీ అధికారంలోకి రాగానే, షర్మిళ ను జగన్ పక్కన పెట్టేశారని పలుమార్లు షర్మిళ భర్త అనిల్ ఆరోపించారు. తమకు ఆస్తుల తగాదాల వల్లే విభేధాలు వచ్చాయని అనిల్ తెగేసి చెప్పారు. దివంగత సీఎం వైఎస్సార్ వారసురాలిగా తనకు హక్కు ఉందన్న వాదనను షర్మిళ వక్కాణించి పలికారు. జగన్ కు ఉన్న హక్కు తనకు ఉందంటూ, వైఎస్సార్ సూచించినట్లుగా ఆస్తుల పంపకాలు జరగాలన్నది ఆమె వాదనవీరి ఆస్తి వివాదం వల్ల వైఎస్సార్ అభిమానులు కూడా రెండు గ్రూపులుగా తయారయ్యారని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఇలాంటి తరుణంలో మెగాస్టార్ చేసిన కామెంట్స్ పై గురిపెట్టిన శ్యామల, స్పందిస్తూ చేసిన కామెంట్స్ నేరుగా జగన్ కు తగిలాయని టీడీపీ విమర్శిస్తోంది. అలాగే జనసేన కూడా.. షర్మిళ గతంలో ఆస్తి పంపకాలపై చేసిన కామెంట్స్ ని పోస్ట్ చేస్తూ.. శ్యామల గారూ.. ఇదే మాట మీ అధినేతకు చెప్పండని కోరుతున్నారు. తండ్రికి కుమార్తెలు వారసులుగానే పరిగణించ బడతారని, షర్మిళకు రావాల్సిన ఆస్తిని అలాగే అప్పజెప్పేలా చూడాలని శ్యామలను కూటమి నేతలు కోరుతున్నారు. శ్యామల తన కామెంట్స్ తో మెగాస్టార్ ను ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తే, ఆ కామెంట్స్ ను మాజీ సీఎం జగన్ కు ఆపాదించి జనసేన, టీడీపీ పోటాపోటీగా ట్రోలింగ్ చేస్తున్నాయి. వైఎస్ షర్మిళకు శ్యామల మద్దతునివ్వడం హర్షించదగ్గ విషయమని సోషల్ మీడియా అంటోంది. మరి ఈ కామెంట్స్ కి శ్యామల రిప్లై ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# సబ్ జైలును సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి

చింతలపూడి మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు, శనివారం కారాగారన్ని పర్యవేక్షించి నిందితుల కేసు వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు మంచినీటి సౌకర్యాలు ఆరోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలు ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు ఉచిత న్యాయ సలహాలు జైలు ముద్దాయిలకు అందించిన సహాయంపై ఆరా తీశారు అందరూ బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా అన్నారు వంటశాల స్టోర్ రూమ్ను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపకార గారి పర్యవేక్షణ అధికారి కృపానందం, జైలు సిబ్బంది ప్యానల్ లాయర్ కే అప్పయ్య పి ఎల్ వి పి కుమార్ కోర్టు సూపర్నెంట్ బి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డివైడర్ ను ఢీకొన్న బీఎండబ్ల్యూ

హైదరాబాద్ జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద బి.ఎం. డబ్ల్యూ. కారు బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్ చెక్ ఫాస్ట్ ట్రాఫిక్ పోలీస్ బూత్ దిమ్మెల్ని అతివేగంతో కారు ఢీకొట్టింది. ఆదుపు తప్పి డివైడర్ దిమ్మెల్ని ఢీకొనడంతో కారు టైర్, ఆయిల్ ట్యాంకర్ పగిలిపోయాయి. మద్యం మత్తులో కారు డ్రైవింగ్ చేసి ఉంటాడనే అనుమానాలు వున్నాయి. కారులోని ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో డ్రైవర్ కారు దిగి పరారైయాడు. జూబ్లీహిల్స్ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని విచారిస్తున్నారు.

# అలిపిరి నడకదారిలో భక్తులకు గుంపులుగా అనుమతి

తిరుపతి అలిపిరి నడకదారిలోభక్తులు గుంపులు గుంపులుగా వెళుతున్నారు. చిరుత సంచారంతో ప్రత్యేక జాగ్రత్తలు టీటీడీ తీసుకుంది. విజిలెన్స్ సిబ్బంది నడక మార్గంలో భక్తులకు సూచనలు చేస్తున్నారు. తిరుపతి, తిరుమల పరిధిలో చిరుతల సంచారం నేపథ్యంలో టీటీడీ అధికారులు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. విజిలెన్స్ సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. అలిపిరి నుంచి తిరుమలకు నడక మార్గంలో వెళ్లే భక్తులను ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు యథావిధిగా అనుమతిస్తున్నారు. అనంతరం గుంపులుగా వదులుతున్నారు. ఒక్కో బృందంలో 70 నుంచి 100 మంది ఉండేలా విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. 12 సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులను మధ్యాహ్నం నుంచి అనుమతించడం లేదు. రాత్రి 9.30 గంటల తరువాత అలిపిరి నడక మార్గాన్ని మూసివేస్తున్నారు.

## పాత భవనంలో అగ్ని ప్రమాదం

నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాయత్రి బ్యాంకు వెనుక గల పాత భవనంలో అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో, రెండు ఫైర్ ఇంజన్లతో అన్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న అగ్ని కీలలను అదుపు చేయడానికి సిబ్బంది చాలా శ్రమించాల్సి వచ్చింది. చుట్టుప్రక్కల బ్యాంకు, ఆసుపత్రి, హోటల్ తోబాటు నివాస గృహాలు ఉండడంతో చుట్టుప్రక్కల భయాందోళనలకు గురయ్యారు. పాత భవనం కావడంతో, అందులో ఎవరు నివాసం ఉండకపోవటంతో ఆస్తి ప్రాణ నష్టం తప్పింది. ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పి రాజేష్ మీనా సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు.

# నిండా మునిగిన పౌల్ట్రీ ఇండస్ట్రీ

ఏలూరు, ఫిబ్రవరి 15, ఆంధ్రప్రదేశ్‌లో పౌల్ట్రీ పరిశ్రమ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిండా మునిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత ఏడాది డిసెంబర్ నుంచి పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పౌల్ట్రీ పరిశ్రమ భారీగా నష్టపోవాల్సి వస్తోంది. వదంతులు వ్యాపించడంతో ధరలు పడిపోయాయి.ఏపీలో కోళ్ల పరిశ్రమకు అనువైన సీజన్‌లో వైరస్ బారిన పడి లక్షల సంఖ్యలో కోళ్లు మరణించడంతో పౌల్ట్రీ ఇండస్ట్రీ తీవ్రంగా నష్టపోయింది. వదంతుల్ని కట్టడి చేయడంలో పశు సంవర్థక శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వ్యాధి నిర్ధారణ తర్వాత చేపట్టాల్సిన చర్యల విషయంలో తీరిగ్గా వ్యవహరించడంతో భారీగా డామేజ్ జరిగింది. బర్డ్ ఫ్లూ నిర్ధారణ జరిగిన తర్వాత కూడా పౌల్ట్రీ ఇండస్ట్రీలో అనుమానాలు తీర్చడంలో ఏపీ పశు సంవర్థకశాఖ నిర్లక్ష్యం వహించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మాంసం, గుడ్లు విక్రయాలు పడిపోయాయి.ఆంధ్రప్రదేశ్‌లో రెండు నెలలకు పైగా కోళ్లు అనూహ్యంగా చనిపోతున్నాయి. ఒకేసారి భారీ సంఖ్యలో కోళ్లు చనిపోవడంపై పశు సంవర్థక శాఖ పెద్దగా పట్టించుకోలేదు. నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య కాలంలో కోళ్ల పెంపకానికి అనువుగా ఉంటుంది. కోడి పిల్లలు వేగంగా బరువు పెరుగుతాయి. 45-60 రోజుల్లో సిద్ధం అవుతాయి. ఈ క్రమంలో గత ఏడాది డిసెంబర్‌లో గోదావరి జిల్లాల్లో కోళ్లు పెద్ద సంఖ్యలో చనిపోయాయి. తెగులు సోకిందని భావించి వాటిని పూడ్చేశారు.అప్పట్లో కోళ్ల మరణాలపై ఎలాంటి పరీక్షలు నిర్వహించలేదు. మరోవైపు కొల్లేరు ప్రాంతానికి వలస పక్షులు వచ్చే సీజన్‌లో జరిగిన మరణాలను పెద్దగా పట్టించుకోలేదు.వలస పక్షుల వైరస్ జలాశయాల నుంచి నీళ్ల ద్వారా వ్యాప్తి చెంది ఉంటుందనే అనుమానాలు ఉన్నాయి. దీంతో డిసెంబర్ నుంచి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వైరస్ వ్యాప్తి చెందింది. చివరకు ఫిబ్రవరి మొదటి వారానికి లక్షల్లో కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ మొత్తం వ్యవహారంలో పశు సంవర్థక శాఖ సకాలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టక పోవడం, సకాలంలో పౌల్ట్రీ పరిశ్రమను అప్రమత్తంగా చేయక పోవడంతో భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది.ఏపీలో కోళ్ల ఫారాలు ఎక్కువగా ఉన్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఫ్లూ కారణంగా పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చికెన్ వినియోగంతో ఎలాంటి నష్టం లేదని చెబుతున్నా జనంలో మాత్రం అనుమానాలు పెరిగిపోయాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వారానికి 20వేల టన్నులు బాయిలర్ మాంసం విక్రయాలు జరిగేవి. మరో 15వేల టన్నులు ఫారం కోళ్లను తినేవారు.

ఫ్లూ ప్రభావంతో బ్రాయిలర్ కోళ్ల వ్యాపారాలు దారుణంగా పడిపోయాయి. ఫారం కోళ్లను కొనడానికి ఎవరు ముందుకు రావట్లేదు. ఏలూరు జిల్లా బాదంపూడిలో బర్డ్ ఫ్లూ గుర్తించడంతో దాని ప్రభావం మొత్తం జిల్లాపై పడింది.ఏలూరు జిల్లాలో ఒకరికి బర్డ్ ఫ్లూ సోకిందంటూ వదంతులు చెలరేగాయి. దీనిపై ఏలూరు కలెక్టర్ కె.వెట్రి సెల్వి స్పందించారు. అసత్యప్రచారాలను ఖండించారు. ఏలూరు,పశ్చిమ గోదావరి జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బర్డ్ సోకిన కోళ్లను శాస్త్రీయ పద్ధతుల్లో ఖననం చేస్తున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగ రాణి చెప్పారు. తణుకు రూరల్ మండలం వేల్పూరులో గురువారం నిర్వహించిన కోళ్ల ఖననం చేసే పనులను పరిశీలించారు.

బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన పనిలేదన్న అచ్చెన్నాయుడు

బర్డ్ ఫ్లూ పై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్ ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపడుతోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు పశుసంవర్థక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు బోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యురిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలతో కూడా చర్చించారన్నారు. కేంద్ర నుండి ఇప్పటికే పలు బృందాలు రాష్ట్రానికి వచ్చాయని, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని ఆయన తెలిపారు.బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎటు వంటి భయం లేకుండా బాగా ఉడికించిన గ్రుడ్లను, మాంసాన్ని నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు, సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు.

ప్రజలు బయాందోళనలకు గురయ్యేలా బర్డ్ ఫ్లూ పై తప్పుడు వార్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేసేవారి పై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.బర్డ్ ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా బాదంపూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు మరియు కృష్ణా జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫౌల్ట్రీల్లో ఈ వ్యాది సోకినట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలను బయో సెక్యురిటీ జోన్లుగా ప్రకటించి, అధికారులను, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు.

# పులివెందుల లో పాగా సాధ్యమేనా

కడప, ఫిబ్రవరి 15,కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలన్నట్లుగా..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మీదే ఫోకస్ పెట్టిందట టీడీపీ. గతేడాది జూన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమలో యాక్టివిటీ బాగా పెంచింది సైకిల్ పార్టీ. ఓవైపు టీడీపీ, మరోవైపు జనసేన..జగన్ కంచుకోటను బద్దలు కొట్టాలని ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు జగన్ సొంత ఇలాఖగా చెప్పుకునే పులివెందులలో టీడీపీ ఆపరేషన్ ఊపందుకుందిరాయలసీమ నాలుగు జిల్లాల పరిస్థితి ఎలా ఉన్నా..పులివెందుల రాజకీయం మాత్రం నెక్ట్ లెవల్లో ఉంటుంది. వార్ వన్ సైడే అన్నట్లుగా..పులివెందుల నియోజకవర్గంలో ఏ ఎన్నిక జరిగినా అప్పుడు కాంగ్రెస్కు..తర్వాత వైసీపీకి అనుకూలంగా ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటివరకు టీడీపీ ఏ ఎన్నికల్లో కూడా పులివెందులలో తమ ప్రభావం చూపలేకపోయింది. పులివెందుల మున్సిపాలిటీలో ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేయడమే అతికష్టమంటే.. గెలుపు అనేది ఊహలకు కూడా అందకపోయేది. అలా జగన్ కుటుంబం పులివెందులలో ఆధిపత్యం చలాయిస్తూ వస్తోంది.కూటమి ప్రభుత్వం వచ్చాక పులివెందులలో తమ సత్తా చాటే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా ముందుకు పులివెందుల మున్సిపల్ పీఠంపై ఫోకస్ పెట్టారు. గత ఎన్నికల్లో 33 కౌన్సిల్ సీట్లను క్లీన్‌స్వీప్ చేసి వైసీపీనే మున్సిపల్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకుంది. ఇప్పుడు పసుపు దళం రచిస్తున్న ప్లాన్‌తో వైసీపీ కంచుకోటలో లీడర్లు ఫ్యాన్ స్విచ్చాఫ్ చేసి అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఈ దెబ్బతో వైసీపీ అయోమయంలో పడుతోంది.ఇప్పుడు ఇద్దరే రాబోయే రోజుల్లో ఎందరో..ఈ డైలాగ్ ఇప్పుడు ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. ఓ కౌన్సిలర్ రాజీనామా చేయగా..ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లను చేర్చుకుంది టీడీపీ. మరో ఎనిమిది మంది వైసీపీ కౌన్సిలర్లు కూడా తమతో టచ్లో ఉన్నారని చెబుతున్నారు తెలుగు తమ్ముళ్లు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ టికెట్లు ఇస్తామని భరోసా ఇచ్చి మరీ కౌన్సిలర్లను చేర్చుకుంటుందట టీడీపీ. ప్రస్తుత పొలిటికల్ డెవలప్మెంట్స్ చూస్తుంటే పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ పీఠంపై టీడీపీ సీరియస్గానే ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది.పులివెందులలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో 32 స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంది. ఆ నియోజకవర్గంలో టీడీపీకి ఇది అతి పెద్ద చారిత్రాత్మక విజయం. టీడీపీ ఒకటి రెండు సీట్లు గెలిస్తే మహా గొప్ప అన్నట్లుగా ఉండేది. కానీ ఇప్పుడు వార్ వన్ సైడ్ అన్నట్లుగా నీటి సంఘాల ఎన్నికల్లో సత్తా చాటిందిఆ ఫలితాల తర్వాత మంచి ఉపుమీదున్న టీడీపీ.. పులివెందుల మున్సిపాలిటీ పీఠం కోసం ఆపరేషన్ స్పీడప్ చేసింది. దాంతో కంచుకోటను కాపాడుకోవడానికి జగన్ ఏం చేయబోతున్నారన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్గా మారింది. సొంత ఇలాఖలో మున్సిపల్ పీఠం వదులుకుంటే చాలా నియోజకవర్గాలపై ఇదే ప్రభావం పడే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పం మీద ఫోకస్ చేశారు జగన్. అక్కడ లోకల్ బాడీస్తో పాటు మున్సిపాలిటీల్లో పాగా వేసే ప్రయత్నం చేశారు. భరత్ అనే వైసీపీ నేతను ఎమ్మెల్సీ చేసి ఏకంగా చంద్రబాబును ఓడించేందుకు మాస్టర్ స్కెచ్ వేసి ఫెయిల్ అయింది ఫ్యాన్ పార్టీ అధిష్టానం. అయితే అప్పుడు జగన్ ఫాలో అయిన ప్లాన్నే ఇప్పుడు టీడీపీ ఇంప్లిమెంట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. జగన్ కుప్పం మీద కాన్సంట్రేట్ చేస్తే..టీడీపీ పులివెందుల నియోజకవర్గంలో గేమ్ స్టార్ట్ చేసిందంటున్నారు.వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ నుంచి బలమైన అభ్యర్థిని పెట్టి..జగన్కు టఫ్ ఫైట్ ఇవ్వాలనుకుంటోందట టీడీపీ. గెలుపోటములు పక్కన పెడితే వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉండొద్దని వ్యూహాలు రచిస్తోందట. అందుకే బలమైన వైసీపీ నేతలను టీడీపీలో చేర్చుకోవడానికి లోకల్ లీడర్లతో ఆపరేషన్ చేయిస్తోంది. స్థానిక పరిస్థితులపై టీడీపీ అధిష్టానం ఎప్పటికప్పుడు ఆరా తీస్తోందట. అందులో భాగంగానే జగన్కు సన్నిహితులుగా, వైసీపీ బలమైన నేతలుగా ఉన్నవారిని లైన్లో పెట్టి..వరుసగా కండువాలు కప్పే ప్లాన్ చేస్తోందట టీడీపీ.టీడీపీ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పులివెందులలో రాజకీయంగా ఎలాంటి పైచేయి సాధించలేకపోయింది. ఆ లోటును ఈ టర్మ్లో తీర్చుకోవాలని భావిస్తోందట సైకిల్ పార్టీ. జగన్ ఆధిపత్యాన్ని దెబ్బకొట్టి..పులివెందులలో టీడీపీ జెండా రెపరెపలాడించాలని ఫిక్స్ అయిందట. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాయలసీమలోని 52 సీట్లలో కేవలం ఏడు సీట్లు మాత్రమే గెలుచుకుంది వైసీపీ.వైఎస్సార్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి కడప జిల్లాలో 10 సీట్లకు గాను కూటమికి 7 సీట్లు వస్తే వైసీపీ స్థానాలతోనే సరిపెట్టుకుంది. అప్పటి నుంచి రాయలసీమ నాలుగు జిల్లాలపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెట్టింది కూటమి సర్కార్. ప్రత్యేక కడప జిల్లాలో జగన్ ఆధిపత్యానికి బ్రేకులు వేసేలా..ఇప్పుడు ఏకంగా పులివెందుల నుంచే యాక్షన్ స్టార్ చేసింది. టీడీపీ వ్యూహాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి మరి.రాష్ట్ర పశు సంవర్థక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు.

ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గుడ్లనునాశనం చేయడం జరిగిందన్నారు. మరో రెండు మూడు ఫౌల్ట్రీల్లో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసే చర్యలు చేపట్టినట్టు వివరించారు.

# కమలంలో కొత్త కయ్యం...

హైదరాబాద్, ఫిబ్రవరి 15,తెలంగాణ బీజేపీలో జిల్లా అధ్యక్షుల నియామకం రచ్చకు దారి తీస్తోంది. ఇప్పటివరకు 23 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించారు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. అయితే పలు జిల్లా అధ్యక్షుల ఎంపిక పార్టీలో అసంతృప్తులకు దారి తీస్తోంది. తాము సూచించినవారికి కాకుండా మరో నేతకు అవకాశం ఇచ్చి..తమకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు చెప్పిన వారికి కాకుండా వేరే వారికి ఎలా బాధ్యతలు కట్టబెడతారని ప్రశ్నిస్తున్నారు నేతలు.పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా..ఎవరికి పడితే వారికి జిల్లా అధ్యక్ష పోస్ట్ ఇచ్చారని గరం గరం అవుతున్నారు పలువురు నేతలు. కొన్ని చోట్ల స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు చెప్పినవారికి మాత్రమే మండల, జిల్లా అధ్యక్ష పదవులు ఇచ్చింది బీజేపీ స్టేట్ హైకమాండ్. మరికొన్ని జిల్లాల్లో మాత్రం లోకల్ లీడర్ల ఓపీనియన్‌ను లెక్కలోకి తీసుకోలేదట. ఇక కొందరు నేతలు ఎమ్మెల్సీ టికెట్ ఆశిస్తే అదీ దక్కకా..జిల్లా అధ్యక్ష పదవి కూడా ఇవ్వకపోవడంతో ఆగ్రహంతో రగిలిపోతున్నారట. ఒకే ఇంట్లో రెండు పోస్టులు ఇవ్వడంపై కూడా పలువురు నేతలు మండిపడుతున్నారట.ఇక ఎమ్మెల్యే రాజాసింగ్ విడుదల చేసిన ఆడియో పార్టీలో సంచలనంగా మారింది. రాజాసింగ్ అంటే హిందుత్వం, హిందుత్వం అంటే రాజాసింగ్ అన్న బ్రాండ్ ఉంది. ఆయన రాష్ట్రంలోనే కాకుండా పలు రాష్ట్రాల్లో జరిగే హిందువుల సమావేశాల్లో పాల్గొంటారు. జాతీయ స్థాయిలో సంఘ్‌లో ఆయనకు మంచి గుర్తింపు ఉంది. అలాంటి నేత నియోజకవర్గంలోనే సొంత పార్టీ నేతలు మరో వర్గాన్ని తయారు చేసే పనిలో పడ్డారన్న గుసగుసలు వినబడుతున్నాయి.గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేందర్‌ను ప్రకటిస్తారంటూ ముందుగా లీకులు వచ్చాయి. దీనిని రాజాసింగ్ వ్యతిరేకించడంతో 10రోజులు పాటు జిల్లా అధ్యక్షుడి పేరు ప్రకటనను వాయిదా వేశారు. ఆ తర్వాత ఉమా మహేందర్ పేరునే గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడంతో రాజాసింగ్ బరస్ట్ అయిపోయారు. వెంటనే ఒక ఆడియో రిలీజ్ చేసిన రాజాసింగ్ పార్టీకి తన అవసరం లేదనుకుంటే నో ప్రాబ్లమ్..తాను ఏం చేయాలో అది చేస్తానంటూ హెచ్చరికలు జారీ చేశారుగోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా తాను సూచించిన వ్యక్తి పేరు కాకుండా వేరే వ్యక్తిని ప్రకటించడంతో రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సన్నిహితుల దగ్గర తన ఆవేదన చెప్పుకున్నారట. పార్టీలో చేరినప్పటి నుంచి ఓ వైపు ఎంఐఎంతో మరోవైపు సొంత పార్టీ నేతలతో పోరాటం చేస్తున్నానని బాధపడుతున్నారట. ఈ మధ్య పార్టీలో వేధింపులు మరీ ఎక్కువ అయ్యాయని మధనపడుతున్నట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.రాజాసింగ్ రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమైనట్లు టాక్. పార్టీలో కొంతమంది బ్రోకరిజం చేస్తున్నారని..తన సన్నిహితుల దగ్గర బాధను చెప్పుకున్నారట




రాజాసింగ్. గోల్కొండ జల్లా బీజేపీ అధ్యక్ష పదవి బీసీ లేదా ఎస్సీకి ఇవ్వాలని తాను సూచిస్తే..ఎంఐఎం పార్టీలో తిరిగే వ్యక్తికి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు రాజాసింగ్.రాష్ట్ర బీజేపీలోని ఓ అగ్రనాయకుడికి ఫోన్ చేసి జిల్లా అధ్యక్ష నియామకంపై ఆరా తీశారట రాజాసింగ్. సదరు నేత తనకు తెలియకుండానే ఇది జరిగిందని నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారట. దాంతో ఇప్పటికే ఎంఐఎం, కాంగ్రెస్‌తో యుద్ధం చేస్తున్నానని..రాష్ట్ర నాయకత్వంతో వేధింపులకు గురి అవుతున్నానని మరింత ఆవేదన చెందుతున్నారట రాజాసింగ్.తన నియోజకవర్గంలో కూడా పుల్లలు పెడితే పార్టీకి రిజైన్ చేసేందుకు కూడా వెనకాడబోనని తనకు అత్యంత సన్నిహితంగా ఉండే ఓ పార్టీ నేతకు చెప్పినట్టు సమాచారం. జిల్లా అధ్యక్షుడిని మార్చేందుకు రాష్ట్ర అధ్యక్షుడికి రెండు రోజుల సమయం ఇస్తానని..ఒక వేళ మార్చకపోతే తానేంటో చూపిస్తానని రాజాసింగ్ అనడం పార్టీలో కలకలం రేపుతోంది. తాను మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నానని..17న తిరిగి వచ్చిన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన చెప్పినట్లు సమాచారం.ఇదంతా ఇలా ఉంటే మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రఘునాథరావు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ ఆశించారు. ఆయనకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వకపోగా జిల్లా అధ్యక్ష బాధ్యతల నుంచి కూడా తప్పించారు. కానీ మరో బీజేపీ నేత అంజిరెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. అంతేకాదు అంజిరెడ్డి భార్య గోదావరిని సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం రాష్ట్ర బీజేపీలో చర్చనీయాంశంగా మారింది.బీజేపీ కుటుంబ పార్టీ కాదని చెప్పుకునే మనం..ఒకే ఇంట్లో ఇద్దరికి అవకాశాలు ఇవ్వడమేంటని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారట. అసలు మెదక్ జిల్లా ప్రజలకే పెద్దగా పరిచయం లేని అంజిరెడ్డిని నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం ఏంటో అర్థం కావడం లేదంటున్నారట నేతలు. పైగా అంజిరెడ్డి సతీమణికి సంగారెడ్డి జిల్లా బాధ్యతలు అప్పగించడం కూడా చాలా మంది నేతలకు మింగుడు పడటం లేదట. ఓవైపు మెదక్ ఎంపీగా ఉన్న రఘునందన్‌రావుతో అంజిరెడ్డికి ఎప్పటినుంచో గ్యాప్ ఉందట.కొత్తగా కేంద్ర మంత్రి బండిసంజయ్‌తో కూడా అంజిరెడ్డికి పొసగడ లేదన్న టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఏరికోరి మరీ అంజిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పెట్టడం వెనుక అంతర్యమేంటని కమలం పార్టీ నేతలనే గుసగుసలు పెట్టుకుంటున్నారు. స్థానికంగా ఉన్న ఓ కీలక ప్రజాప్రతినిధి వ్యతిరేకించినప్పటికీ గోదావరికి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం కూడా చర్చకు దారి తీస్తోంది.మరోవైపు పెద్దపల్లి, భువనగిరి జిల్లా అధ్యక్షుల నియామకం కూడా పార్టీలో అంతర్గతంగా పోరుకు దారితీసాయి. మరోవైపు షాద్‌నగర్ జిల్లా అధ్యక్ష పదవి విషయంలో ఎంపీ డీకే అరుణ, రంగారెడ్డి అధ్యక్ష పదవి విషయంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. తాను ఐదు పేర్లు సూచిస్తే పట్టించుకోకుండా ఆరో వ్యక్తి వైపు మొగ్గు చూపడంతో కొండా కోపంగా ఉన్నారని టాక్.అయితే మిగతా నేతల సంగతి ఎట్లున్నా..రాజాసింగ్ రూటే సెపరేట్. ఆయన ఇప్పటికే పలుసార్లు రాష్ట్ర బీజేపీ నాయకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈసారి కాస్త బరస్ట్ అయిన రాజాసింగ్ తన దారి తాను చూసుకుంటారా లేక అధిష్టానం ఆయన డిమాండ్‌కు లొంగుతుందా అనేది వేచి చూడాలి మరి.

# హాట్ టాపిక్ గా మారిన సోషల్ ఇంజనీరింగ్

హైదరాబాద్ ఫిబ్రవరి 15, తెలంగాణలో సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు హాట్ టాపిక్ గా మారాయి. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ కారణాలుగా చెప్పవచ్చు. తమ వర్గాల జనాభా లెక్కల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కోరిన మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించింది. ఇటీవల సర్వే గణాంకాలను వెల్లడించింది.ప్రభుత్వ కులగణన లెక్కల ప్రకారం... తెలంగాణలో బీసీలు 56.33%, ఎస్సీలు 17.43%, ఎస్టీలు 10.45%, ఓసీలు 13.31% ఉన్నారు. ఏక సభ్య ఎస్సీ కమిషన్ ప్రకారం... ఎస్సీల్లోని 59 కులాలను మూడు గ్రూపులుగా విభజించి 15% రిజర్వేషన్లు ప్రకటించారు. ఈ సర్వే లెక్కలు తప్పంటూ విపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు కొట్టిపారేస్తున్నాయి.ఎస్సీ, ఎస్టీలకు 27% రిజర్వేషన్లు పోగా...మిగిలిన 23% బీసీలకు కల్పిస్తారని ప్రచారం జరిగింది. అయితే ఈ ఊహాగాలనాలకు తెర దించుతూ బీసీలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ల కల్పించేందుకు మార్చి మొదటి వారంలో చట్టం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన ప్రకటన చేశారు. దీంతో ఈ విషయంలో బీఆర్ఎస్, బీజేపీలకు కాంగ్రెస్ చెక్ పెట్టగలిగిందని విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా రాష్ట్రం ఆమోదించిన చట్టాన్ని కేంద్రానికి పంపి 9వ షెడ్యూల్‌లో పొందుపరిచి తమిళనాడు తరహా రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ భావిస్తుంది.అయితే కాంగ్రెస్ కులగణన సర్వేను ప్రతిపక్షాలు టార్గెట్ చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలే కరెక్ట్ అంటూ బీఆర్ఎస్ వాదిస్తోంది. కులగణన సర్వేలో బీసీలను తక్కువగా చూపారంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. బీసీల సంఖ్య గతం కంటే పెరిగిందని కాంగ్రెస్ వాదన. రిజర్వేషన్లపై చట్టం చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం....ఈ అంశాన్ని జాతీయ అంశంగా మారుస్తున్నట్టు కనిపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన చట్టంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందా? తమిళనాడు తరహా రిజర్వేషన్లకై కృషి చేస్తుందా? బీసీ రిజర్వేషన్లపై ఆ పార్టీ వైఖరి ఏంటి? అనేది ఉత్కంఠ రేపుతుంది.చేపట్టిన కులగణన సర్వే కేంద్రంలోని ఎన్డీఏను కలవరపెడుతుందని కాంగ్రెస్ వాదిస్తుంది. కులగణన లెక్కల ప్రకారం ఆయా వర్గాలకు రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో వారికి సమూచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు హామీ ఇస్తున్నారు. కులగణనతో దేశం దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్. తెలంగాణ బాటలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా కులగణన చేపట్టి మెజారిటీ వర్గాలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తారన్న చర్చ తెరపైకి వచ్చింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను అస్త్రంగా మార్చుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఆ పార్టీ దేశవ్యాప్తంగా ఈ అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ లక్ష్మణ్ రావు

హైదరాబాద్ దేవాలయాల భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాచిగూడ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలోని దూతరీ మాట్ టెంపుల్ (షాహినాథ్ గంజ్ ), మహాదేవ్ టెంపుల్ (ఫీల్ ఖానా), మహాలక్ష్మి టెంపుల్ (ఫీల్ ఖానా). ఒక్కో దేవాలయాలకు సంబంధించిన భూములను భూకబ్జాదారులు ఆక్రమించి 1100 గజాల నుండి 2000 గజాలను అమ్ముకోవడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎత్తులు.. పై ఎత్తులు

# పొలిటికల్ హీట్ పెంచుతున్న కామెంట్స్

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 15,** తెలంగాణ పాలిటిక్స్ మాత్రం ప్రతీరోజు క్లైమాక్స్‌ను తలపిస్తున్నాయి. రేపోమాపో ఎన్నికలు ఉన్నాయన్నట్లుగా ఎత్తుకు పైఎత్తులు వేస్తూ పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి పార్టీలు. బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేస్తున్నారు. గులాబీ నేతలు అయితే రేవంత్ సీటుకే ఎసరు వచ్చిందని..బీఆర్ఎస్ఎల్పీ విలీనం అయ్యే పని కాదని కౌంటర్ ఇస్తున్నారు. దీంతో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా కొనసాగుతోన్న రాజకీయం ఆసక్తికరంగా మారింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి జంప్ అయినప్పటి నుంచి..లేటెస్ట్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశం వరకు పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా కొనసాగుతున్నాయి. కారు పార్టీ నుంచి హస్తం పార్టీలో చేరిన పది ఎమ్మెల్యేల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ ఉండనే ఉంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ ఫైట్ రోజుకో టర్న్ తీసుకుంటోంది. అధికార పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆసక్తికర కామెంట్స్ చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య మీటింగ్ ఏర్పాటు చేసుకున్నప్పటి నుంచి హస్తం పార్టీ వ్యవహారాలను నిశితంగా పరిశీలిస్తోందట కారు పార్టీ. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలోని కొంత మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో రగిలిపోతున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దించేందుకు ప్లాన్ జరుగుతోందని..ఇందుకోసం 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుంపటి పెట్టారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది కాంగ్రెస్ సర్కార్ కూలిపోయేందుకు ఒక ఇండికేషన్ అంటున్నారు. ఎర్రబెల్లి వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీకి, రేవంత్‌ను దించేందుకు 25 మంది ఎమ్మెల్యేలు ఒక్కటయ్యారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నదానికి ఎక్కడో లింక్ ఉందన్న టాక్ వినిపిస్తోంది. అధికార కాంగ్రెస్‌లో ఏదో జరగబోతోందని చెప్తుండగా..హస్తం పార్టీ మాత్రం రివర్స్ గేర్ వేస్తోంది. బీఆర్ఎస్ నుంచి మరికొంత మంది ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు వ్యూహాలను స్పీడప్ చేసిందట. ఢిల్లీ స్థాయిలో సీరియస్‌గా సంప్రదింపులు జరుపుతున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఫిరాయింపులపై న్యాయ పరమైన చిక్కులు రాకుండా ఏకంగా బీఆర్ఎస్ఎల్పీనే కాంగ్రెస్‌లో విలీనం చేసుకునే ప్లాన్‌తో ముందుకెళ్తోందట హస్తం పార్టీ. బీఆర్ఎస్‌కు చెందిన 38 మంది ఎమ్మెల్యేల్లో ఇప్పటికే 10 మంది శాసనసభ్యులు అధికార కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా..కోర్టు సూచనతో అసెంబ్లీ స్పీకర్ జంపింగ్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. దీంతో ఫిరాయింపుల ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న ఆందోళన అధికార కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోంది. ఇప్పటికే చేరిన 10మంది ఎమ్మెల్యేలకు తోడు మరో 16 మంది ఎమ్మెల్యేలను చేర్చుకోవాలని ప్లాన్ చేస్తోందట కాంగ్రెస్. బీఆర్ఎస్ఎల్పీ విలీనం కావాలంటే 2/3 మెజారిటీ అవసరం. అంటే ఇంకో 16 ఎమ్మెల్యేలకు ఎర వేసి.. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందట. అట్లైతే న్యాయపరంగా ఎక్కడా చిక్కులు రావని కాంగ్రెస్ ప్లాన్‌గా తెలుస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా వెనకాడిన గులాబీ పార్టీ..స్థానిక సంస్థల ఎన్నికల వరకు మరింత దెబ్బతింటుందని, కనీసం పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు దొరకరన్నది హస్తం పార్టీ అంచనాగా చెబుతున్నారు. గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీని పూర్తిస్థాయిలో వీక్ చేయాలనే స్కెచ్‌తో ఉందట అధికార కాంగ్రెస్ పార్టీ. ఇంతకీ రేవంత్‌కు వ్యతిరేకంగా 25 మంది ఎమ్మెల్యేలు గ్రూపు కడుతున్నారన్నది రియలా..వైరలా.? లేక 16 మంది కారు పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకోబోతుందా.? ఇదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయం ఎటా ఉండబోతుందో చూడాలి మరి.

# భయపెడుతన్న కొరియర్ స్కామ్

**నల్గొండప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 15** ఇటీవల కాలంలో సైబర్ మోసాలు పెరిగిపోయాయి. మీ కొరియర్ లో అక్రమ వస్తువులు ఉన్నాయంటూ ఫోన్ చేసి డబ్బు కాజేసేందుకు ప్రయత్నిసున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో ప్రముఖ కొరియర్ సంస్థ ఫెడెక్స్... ప్రజలను అప్రమత్తం చేస్తూ కీలక ప్రకటన చేసింది. ఫెడెక్స్ ఉద్యోగుల పేరిట కొందరు మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ తరహా మోసాలతో బాధితులు ఆర్థికంగా, మానసిక నష్టపోతున్నారని పేర్కొంది. ఆర్థిక మోసగాళ్లు ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల ప్రతినిధులుగా చెబుతూ... మీ పార్సెల్‌లో అక్రమ వస్తువులు ఉన్నాయని తప్పుడు ఆరోపణలు చేస్తారు. బాధితులను నకిలీ పోలీస్ అధికారులతో బెదిరించి, న్యాయపరమైన చర్యలు లేదా డిజిటల్ అరెస్ట్ పేరుతో ముప్పుతిప్పలు పెడుతున్నారు.

ఈ సమస్యను పరిష్కరించుకోవాలంటే తక్షణమే డబ్బు చెల్లించాలని సైబర్ నేరగాళ్లు ఒత్తిడి తెస్తారు. వెంటనే డబ్బు పంపాలని, లేకపోతే అరెస్టు చేస్తామని హడావుడి చేస్తారు. ముందు కొంత మొత్తం చెల్లించాలని ఓ లింక్ పంపుతారు. డబ్బులు పంపిస్తే ...ఇక మోసగాళ్లు అదృశ్యమవుతారు. బాధితులు పూర్తిగా నష్టపోతారు.

ఫెడెక్స్ సూచనలు

ఫెడెక్స్ ఎప్పుడూ అనవసరమైన ఈ-మెయిల్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా మీ వ్యక్తిగత సమాచారం లేదా అకౌంట్ వివరాలు కోరదు. ఫెడెక్స్ పోలీసు అధికారులతో ఎలాంటి సంబంధం కలిగి ఉండదు. వారి తరఫున చర్యలు తీసుకోదు.

తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలి. ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల పేరుతో బెదిరింపులు వచ్చినా నమ్మవద్దు. ఎవరైనా ఫెడెక్స్ లేదా కొరియర్ సంస్థల పేరిట బెదిరిస్తూ డబ్బు అడిగితే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి తెలియజేయండి. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా ఇఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయండి.

ముఖ్యమైన చిట్కాలు

ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల పేరుతో అనవసరమైన సందేశాలు, కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

ఏమైనా అనుమానాస్పద సమాచారం ఉంటే, అధికారిక కస్టమర్ కేర్ ద్వారా నిర్ధారించుకోవాలి.

పూర్తి సమాచారం తెలుసుకునే వరకు, డబ్బులు పంపకండి లేదా వ్యక్తిగత సమాచారం తెలియజేయవద్దు.

మోసాలకు గురైతే, స్థానిక పోలీసులకు తెలియజేయండి లేదా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి.

# తాగుబోతు కొడుకును కడతేర్చిన తల్లి

ఒంగోలు మద్యానికి బానిసై తనతో అసభ్యంగా ప్రవర్తించాడని కన్న కొడుకును కన్న తల్లే హత్యచేయించింది. ప్రకాశం జిల్లాలో చెందిన సాలమ్మకు నలుగురు పిల్లలు.. మూడో వాడైన శ్యాంబాబు(35) మద్యానికి బానిసై దొంగతనాలు కూడా చేసేవాడు. కొద్దిరోజుల కిందట మద్యం మత్తులో బంధువుల అమ్మాయితోను, చివరికి తల్లితోను అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో విసిగిన పోయిన సాలమ్మ ఒక ఆటో డ్రైవర్ కు సుపారి ఇచ్చి, కొడుకును ముక్కలుగా నరికి పంట కాలువలో పడేసింది. మృతదేహాన్ని మూడు సంచుల్లో పెట్టి కాలువలో పడేసారు. కాల్వగట్టుపై రక్తపు మరకలు చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసు విచారణలోతల్లి సారమ్మల నేరం అంగీకరించింది. ఇద్దరు సోదరులు మరొక వ్యక్తి సహాయంతో హత్య చేయించినట్లు వెల్లడించింది.

# టాటా ఏస్ బోల్తాపది మందికి గాయాలు

కోదాడ పొట్టకూటికోసం వెళ్తూ టాటా ఏస్ వాహనం బోల్తా పడి గాయాల పాలన ఘటన సూర్యాపేట జిల్లా బొజ్జగూడెం తండా గ్రామ శివారులో చోటుచేసుకుంది. హుజూర్నగర్ నుండి బొజ్జగూడెం తండా సిసి రోడ్ల పనులకు వెళ్తుండగా వాహనం అదుపుతప్పి పంట పొలాలలో పల్టీ కొట్టడంతో పదిమందికి గాయాలు కావడంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నలుగురు పరిస్థితి విషమంగా ఉండడంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు.

# మెడికోలతో యువత మేలుకో ఫ్లాష్ మాబ్

**రాజన్న సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి** సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సిరిసిల్ల ఫస్ట్ ఇయర్ ఎం.బి.బి.ఎస్ స్టూడెంట్స్ యువత మేలుకో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. కాలేజీల్లో చదువుతున్న సమయంలో తోటి విద్యార్థులు ఎలా పాడవుతున్నారో నటన, డాన్స్ రూపంలో విద్యార్థులు వ్యక్తపరిచారు. మాదక ద్రవ్యాల అలవాటు పడితే భవిష్యత్తు ఎలా పాడవుతుందో విద్యార్థినీ విద్యార్థులు తెలియచెప్పారు. ఫ్లకార్డులు ప్రదర్శించి, స్టూడెంట్స్ కు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్,కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రధాని మోడీపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపీ లక్ష్మణ్ ఫైర్

సిద్ధిపేటలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని మోడీపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ప్రపంచ ఖ్యాతి ఉన్న మోదీపై సీఎం రేవంత్ కామెంట్స్ చేశారు. ప్రధానిపై కామెంట్స్ చేస్తే గొప్పవాడిని అయిపోతానని సీఎం రేవంత్ అనుకుంటున్నారేమో. రాహుల్ గాంధీకి పట్టిన గతే సీఎం రేవంత్ కి పడుతుంది. వెనుకబడిన కులంలో పుట్టి రైల్వే స్టేషన్ లో చాయ్ అమ్ముకొని అంచెలంచెలుగా మోడీ ప్రధాని స్థాయికి ఎదిగారు. ఆనాడు రాహుల్ గాంధీ ప్రధాని మోడీపై కామెంట్స్ చేస్తే కోర్టు మొట్టికాయలు వేసింది. నేడు సీఎం రేవంత్ కి కూడా అదే గతి పడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి పెరిగింది. గత ప్రభుత్వం 4 శాతం కమిషన్ తీసుకుంటే ఈ ప్రభుత్వం 12 శాతం కమిషన్ తీసుకుంటుంది. బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అయిపోయిందని అన్నారు.

# బీజేపీ టార్గెట్ బీఆర్ఎస్...

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 15,** తెలంగాణలో పట్టు సాధించేందుకు బీజేపీ కొత్త ఎత్తులు వేస్తోందా? బీఆర్ఎస్ టార్గెట్ గా ఇప్పటి నుంచి అడుగులు వేస్తోందా? సమయం, సందర్భం వచ్చిన బీఆర్ఎస్ పార్టీపై మాటల దాడిని పెంచిందా? తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ఎందుకన్నారు? రేవంత్ సర్కార్ ఏడాదిగా ఇదే విషయాన్ని చెబుతోందా? ఇప్పుడు లెక్కలతో సైతం బయటపెట్టడంతో ఆ పార్టీ నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రాన్ని పదేళ్లు బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని రేవంత్ సర్కార్ పదేపదే చెబుతోంది. అవన్నీ రాజకీయ విమర్శలుగా కారు నేతలు చెప్పడం మొదలుపెట్టారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులుగా ఉండేది తెలంగాణ. గడిచిన పదేళ్లలో ఖజానాను ఖాళీ చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాన్ని అధికార పార్టీ నేతలు పదే పదే చెబుతున్నారు. వారు చేసిన అప్పులకు ప్రతీ నెలా వడ్డీ వేల కోట్ల రూపాయలు వడ్డీ రూపంలో చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు కట్టామని, దానివల్లే తెలంగాణలో రైస్ అధికంగా పడుతోందంటూ కారు పార్టీ నేతలు మీడియా ముందు ఒకటే రీసౌండ్. బీఆర్ఎస్ అధికారం పోయిన తర్వాత ప్రాజెక్టు కుంగడం, వేల కోట్ల రూపాయలతో నిర్మించిన సచివాలయం పెచ్చులు ఊడడం మొదలైంది. దీంతో ఏం జరిగిందని తెలుసుకునేందుకు తెలంగాణ ప్రజలు ప్రయత్నం చేస్తున్నారు. బడ్జెట్ సందర్భంగా రాజ్యసభలో చర్చ జరిగింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ గురించి కీలక విషయాలు వెల్లడించారు. విభజన తర్వాత మిగులు బడ్జెట్ రాష్ట్రంగా వున్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని చెప్పుకొచ్చారు. విభజన చట్టం కింద ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయడం లేదంటూ కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రియాక్ట్ అయ్యారు. గడచిన పదేళ్లలో తెలంగాణకు కేంద్రం ఏమేమి చేసిందనేది వివరించారు. మెదక్‌లో తొలిసారి రైల్వేస్టేషన్, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, నిజామాబాద్‌లో పసుపు బోర్డును కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కు, బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. భారత్ మాల ప్రాజెక్టు క్రింద నాలుగు గ్రీన్ కారిడార్లను తెలంగాణలో ఏర్పాటు చేశామని వివరించారు మంత్రి నిర్మల. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను రికార్డు స్థాయిలో మంజూరు చేశామన్నారు. ఐదు వందే భారత్ రైళ్లను తెలంగాణలో ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు మొత్తం రూ. 2700 కోట్లు మంజూరు చేశామన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఎక్కడంటూ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు. మంత్రి నిర్మల మాటలన్నీ బీఆర్ఎస్ కే తగిలాయని అంటున్నారు అధికార పార్టీ నేతలు. మిగులు తెలంగాణను బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని గుర్తు చేస్తున్నారు. మొత్తానికి బీజేపీ సందర్భాన్ని బట్టి బీఆర్ఎస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుందని చెప్పవచ్చు.

# ఫోన్ ట్యాపింగ్ కథ కంచికేనా

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 15** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ం2గా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావుకు ఊరట లభించింది. పలు దఫాలుగా విచారణ చేపట్టిన నాంపల్లి సెషన్స్ కోర్టు ప్రణీత్‌రావుకు బెయిల్ మంజూరు చేసింది. ప్రణీత్‌రావు చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై లాయర్ ఉమామహేశ్వరరావు ఫిబ్రవరి 11న ప్రతీణ్ రావు తరఫున వాదనలు వినిపించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి విచారణకు హాజరుకాకపోవడంతో పీపీ వాదనల కోసం విచారణ నేటికి వాయిదా వేశారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఇతర నిందితులకు కోర్టులు బెయిల్ ఇచ్చాయని, ప్రస్తుతం ప్రణీత్ రావు ఒక్కరై జైలులో ఉన్నాయని లాయర్ ఉమామహేశ్వర రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ అడిషినల్ ఎస్పీ భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావులకు తెలంగాణ హైకోర్టు జనవరి 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మరో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిందని వాదనలు వినిపించారు. ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై ఇరువైపుల వాదనలు విన్న జడ్జీ జస్టిస్ రమాకాంత్ రెగ్యూలర్ బెయిల్ మంజూరు చేశారు. బెయిల్ మంజూరు కావడంతో ప్రతీణ్ రావు త్వరలో విడుదల కానున్నారని ఆయన లాయర్ ఉమామహేశ్వరరావ తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్షనేతలైన కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దర్యాప్తు మొదలుపెట్టింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో ఉన్న 17 కంప్యూటర్లలో మొత్తం 42 హార్డ్ డిస్క్‌లను తొలగించి.. వాటి స్థానంలో కొత్తవి అమర్చారు ప్రణీత్ రావు. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఈ విషయాన్ని అంగీకరించారని అధికారులు తెలిపారు. మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ సంబంధించి శకలాలు గుర్తించారు. తమ వివరాలు తెలిసిపోతాయని హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకుని ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మాజీ ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును మొదట అరెస్ట్ చేసింది. విచారణలో తెలిసిన సమాచారం ఆధారంగా అనంతరం అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు సినీ సెలబ్రిటీలు, ఇతర ప్రముఖుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఫోన్లు ట్యాప్ చేసి వారికి సంబంధించిన రాజకీయ, వ్యక్తిగత విషయాలు తెలుసుకున్నారని విచారణలో ఒక్కో విషయం వెల్లడవుతోంది. అయితే ఈ కేసులో ఒక్కొక్కరిగా టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నలకు కోర్టులు బెయిల్ మంజూరు చేశాయి. తాజాగా ప్రణీత్ రావుకు నాంపల్లి సెషన్స్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# నోటపై రానీ ఏకాభిప్రాయం...


**హైదరాబాద్ ఫిబ్రవరి 15 ప్రజాబలం ప్రతినిధి** రానున్న పంచాయతీ ఎన్నిక ల్లో నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నికలకు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిపాదించింది. నోటా కన్నా తక్కువ ఓట్లు వచ్చిన వారు రెండోసారి ఎన్నికల్లో పోటీ చేకుండా నిబంధన తీసుకురావాలని భావిస్తోంది, ఒకే నామినేషన్ వేస్తే ఏకగ్రీవ ఎన్నిక ప్రకటించకుండా నోటాను అభ్యర్థిగా పరిగణించి ఓటింగ్ పెట్టాలని యోచిస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతి పాదనలపై రాజకీయ పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ పార్టీ తిరస్కరించింది. మళ్లీ ఎన్నికలు నిర్వహించడం చాలా ఖర్చుతో కూడిన వ్యవహారమని పేర్కొన్నది. ఒకే నామినేషన్ వచ్చిన చోట ఏకగ్రీవంగా ఎన్నిక ప్రకటించకుండా నోటాను అభ్యర్థిగా పేర్కొంటూ ఎన్నిక నిర్వహించాలన్న ప్రతిపాదనను బీఆర్ఎస్ సమర్థించింది. ఏకగ్రీవ ఎన్నికల అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున అభిప్రాయం చెప్పలేమని బీజేపీ వెల్లడించింది. ఎన్నికల్లో నోటాకు సంబంధించిన నిర్ణయాలు రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలోకి రాదని, దానికి అవసరమైన చట్టసవరణలు చేయాల్సి ఉంటుందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. నోటా ఉండాలని, కానీ నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నిక నిర్వహించడం సరికాదని సీపీఎం పార్టీ అభిప్రాయపడిందిఒకే అభ్యర్థి ఉన్న గ్రామా ల్లోనూ నోటా పెట్టి పోలింగ్ నిర్వహించాలని జనసేన పార్టీ సూచించింది. ఇక రెండు రోజుల్లో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని టీడీపీ తెలిపింది. రాజకీయ పార్టీల నేతల సూచనలను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ఎన్నికల సంఘం.. న్యాయ నిపుణుల సూచనలు కూడా స్వీకరించనుంది. ఇదిలా ఉండగా, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరూ నచ్చలేదన్న అభిప్రాయాన్ని తెలిపే స్వేచ్ఛ ఉండాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను ప్రవేశపెడుతూ 2016, 2018, 2019లో రాష్ట్రంలో నిబంధనలు సవరించారు. అయితే ఒకవేళ నోటాకే ఎక్కువ ఓట్లు వచ్చినప్పటికి ఆ తర్వాత స్థానంలో ఉన్న వ్యక్తి ఎన్నికైనట్లు ప్రకటించాలని ప్రస్తుతం నిబంధన ఉన్నది. ఒకే నామినేషన్ వచ్చినట్లయితే ఏకగ్రీవంగా ప్రకటిస్తున్నారు. అయితే ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు కొన్ని చోట్ల బలప్రయోగాలు, జరుగుతున్నాయని నోటాతో ఎన్నికలు పెట్టాలని పలు ఎన్జీవోలు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరాయి. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలపై అధ్యయనం చేసిన ఈసీ మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా విధానాలను పరిశీలించింది. ఈ రాష్ట్రాల్లో.. పోటీలో ఉన్న అభ్యర్థుల కన్నా నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉంది. రెండోసారి కూడా నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే మాత్రం మళ్లీ ఎన్నిక నిర్వహించకుండా రెండో స్థానం ఉన్న అభ్యర్థిని ఎన్నికైనట్లు ప్రకటించేలా నిబంధనలున్నాయిహర్యానాలో మాత్రం నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నిక నిర్వహించండంతో పాటు మొదటిసారి పోటీలో ఉన్నవారు తిరిగి పోటీ చేయరాదనే రూల్ ఉంది

# ఇసుక అక్రమ రవాణపై అధికారుల విస్తృత తనిఖీలు

**జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి** జిల్లా లోని గోదావరి పరివాహక ప్రాంతాల ఇసుక రీచ్ ల నుండి ఇసుక అక్రమ రవాణాపై ముమ్మరంగా తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇసుక అక్రమాలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేది లేదని, ఇసుక మాఫియా పై ఉక్కు పాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు, ఎస్పీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాలతో అధికారులు ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు వారం రోజుల నుండి నిర్విరామంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పలుచోట్ల చెక్పోస్టను సైతం ఏర్పాటుచేసి అధిక లోటుతో వెళ్తున్న ఓ లారీని సైతం పట్టుకోవడం జరిగింది. తాజాగా ఇంటలిజెన్స్ బృందం గోదావరి పరివాహక ప్రాంతాలలో నిర్వహిస్తున్న తొమ్మిది ఇసుక రీచ్ లలో తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ఇసుక రీచ్ నిర్వాహకులు ప్రతినెల ఏ ఏ శాఖకు ఎంత డబ్బులు ఇస్తున్నారు, లారీ డ్రైవర్ల వద్ద నుండి లోడింగ్ చార్జీలు ఎంత వసూలు చేస్తున్నారు, అదనపు బకెట్ కు ఇంత వసూలు చేస్తున్నారు,ఇసుక రీచ్ లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, గోదావరిలో ఇసుకను తవ్వే విధానం తదితర అంశాలపై లోతుగా పర్యవేక్షించి నివేదికను ప్రభుత్వానికి అందించనున్నారు. దీంతో అక్రమాలకు పాల్పడుతున్న అధికారుల చిట్టా సైతం సీఎం రేవంత్ రెడ్డికి చేరనుంది.

# భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే

## -నేడు ఆయన వర్ధంతి






భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే అసలు పేరు ధుండీరాజ్ గోవింద్ ఫాల్కే ఆయన ఒక భారతీయ సినీ నిర్మాత, దర్శకుడు, స్క్రీన్‌ప్లే-రచయిత, భారతీయ సినిమా పితామహుడు అని కూడా ప్రసిద్ధి. ఇతడి ప్రథమ సినిమా రాజా హరిశ్చంద్ర (భారతీయ మొదటి సినిమా) 1913. ఇతడు తన జీవితంలో 95 ఫీచర్ ఫిల్మ్ లు, నిర్మించాడు. బొంబాయిలో భారతీయ సినిమా జూబ్లీ ఉత్సవాల సందర్భంగా 1939 లో ఫాల్కేకు అయిదువేల రూపాయలు పర్సు బహూకరించారు. 1966 లో ఇతని పేరు మీద దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, భారత ప్రభుత్వంచే స్థాపించబడింది. దాదాసాహెబ్ ఫాల్కే సంస్కృత పండితుని కుమారుడు. ఏప్రిల్ 30 ,1870లో నాసిక్‌లోని త్రయంబకేశ్వర్‌లో జన్మించారు. బొంబాయిలోని జెజె కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో, బరోడాలోని కళాభవన్ విద్యార్థి. మంచి చిత్రకారుడు, నాటకాల్లో మేకప్ వేశారు. మంచి మెజీషియన్ కూడా... ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఆ కాలంలోనే ప్రింటింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం జర్మనీ వెళ్లాలనుకున్నారు. సినిమాకు సంబంధించిన వార్త ఒకటి పత్రికలో వచ్చింది. తనను ఆ వార్త బాగా ఆలోచింపజేసింది. మన దేశంలో కూడా సినిమాను ఎందుకు తీయకూడదు అనే ఆలోచన అతన్ని కుదురుగా ఉండనివ్వలేదు. తన వద్ద ఉన్న డబ్బు, మిత్రుల నుంచి తీసుకున్న అప్పు, జీవిత బీమా డబ్బు మొత్తం తీసుకొని సినిమా నిర్మాణానికి సంబంధించిన పరికరాలు కొనడానికి 1912లో ఇంగ్లాండ్ వెళ్లారు. అయితే ఫాల్కేకు తాను చరిత్ర సృష్టించబోతున్నానని తెలియదు, అదే తన జీవితాన్ని పేదరికంలోకి నెట్టివేస్తుందనీ ఊహించలేదు. ఫాల్కే 1913లో రాజా హరిశ్చంద్ర, ఆదే సంవత్సరం మోహినీ భస్మాసుర, సత్యవాన్ సావిత్రి (1914) శ్రీకృష్ణ జననం (1918) కాళీయ మర్దన్ (1919) నిర్మించారు. ఆ తరువాత సినిమా రంగంలో క్రమంగా వ్యాపార ధోరణి మొదలైంది. దాంతో పాల్కే పక్కకు తప్పుకున్నారు. సినిమా ప్రేమ ఆయన్ని నిలువనివ్వలేదు. తన పలుకుబడి, పరిచయాలు ఉపయోగించి నిధులు సమీకరించి 1937లో గంగావతరణ సినిమా తీశారు. నిండా మునిగిపోయారు. సినిమాను వ్యాపారంగా చూసి ఉంటే ఆయన పరిస్థితి బాగానే ఉండేది. సినిమాను విపరీతంగా ప్రేమించి దెబ్బతిన్నారు. తన వారసులను పేదరికంలోకి నెట్టేశారు. ఆయన దేశానికి తీసుకు వచ్చిన సినిమాతో సినీ వ్యాపారులు కోట్లు సంపాదించారు. పాపులారిటీని, రాజకీయాల్లో పదవులు సంపాదించారు కానీ ఫాల్కే మాత్రం కఠిక దరిద్రంలో మరణించారు. ఆయన కుమారుడు ముంబై వీధుల్లో చిల్లర వ్యాపారిగా జీవితం గడిపారు. బాగున్న రోజుల్లో ఫాల్కే ఫోర్డ్ కారును ఉపయోగించేవారు. 1920 ప్రాంతంలో ఆ కారులోనే షూటింగ్‌కు వెళ్లేవారు. తిరిగి సినిమా తీయాలని నిర్ణయించుకున్న కాలంలో దాన్ని అమ్మేశారు. ఆ కారు పెళ్ళిళ్ల ఊరేగింపునకు ఉపయోగించారు. ఐదేళ్ల క్రితం ఈ కారు నాసిక్ డంప్ యార్డ్‌లో లభించింది. తొలి భారతీయ సినిమా కెమెరాను ఫాల్కే జర్మనీ నుంచి తెప్పించారు. అదేమైందో ఇప్పుడు ఎవరికీ తెలియదు. సినిమా నిర్మాణానికి ఎలాంటి ఏర్పాట్లు లేని కాలంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఫాల్కే తొలి సినిమా తీశారు. ఫాల్కే భార్య సరస్వతి భారతీయ తొలి సినిమా రాజా హరిశ్చంద్ర నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. ఆమెనే తొలి భారతీయ సినిమా టెక్నీషియన్. సరస్వతి షూటింగ్ సమయంలో వెలుతురు కెమెరాపై పడకుండా బెడ్ షీట్‌ను అడ్డుగా పట్టుకుని ఉండేవారట. షూటింగ్‌కు కావలసినవన్నీ సమకూర్చేవారు. రాత్రి పూట క్యాండిల్ వెలుగులోనే ఈ సినిమాకు సంబంధించిన సాంకేతిక పనులు నిర్వహించేవారు. సినిమా బృందం 60-70 మందికి ఆమెనే వంట చేసి పెట్టేవారు. రాజా హరిశ్చంద్రలో హరిశ్చంద్రుని కుమారునిగా ఫాల్కే కుమారుడు బాలచంద్ర నటించారు. తొలి భారతీయ బాలనటుడు అతనే. శ్రీకృష్ణ జననం, కాళీయ మర్దన్‌లో బాల శ్రీకృష్ణునిగా మందాకిని నటించారు. ఆమె ఫాల్కే పెద్ద కూతురు. ఆమెనే తొలి భారతీయ బాలనటి. భారతీయ సినిమా రజతోత్సవ వేడుకల్లో దాదాసాహెబ్ ఫాల్కే ఒక అనామకుడిగా కూర్చోవడం చూసిన శాంతారాం ఆయన్ని గుర్తించి వేదికపైకి తీసుకు పోయి 1938లో అప్పటికప్పుడు వేదికపై ఐదువేల రూపాయల పర్స్ అందజేశారు. ఆ డబ్బుతో ఫాల్కే తిరిగి సినిమా తీస్తాడేమోనని చాలా మంది భయపడ్డారు. ఎందుకంటే సినిమా అంటే ఆ మహనీయునికి అంత పిచ్చి. అందరూ ఒత్తిడి తెచ్చి ఆ డబ్బుతో నాసిక్‌లో ఒక ఇంటిని కొనిపించారు. అప్పటి వరకు ఫాల్కేకు సొంత ఇల్లు కూడా లేదు. ఆ ఇంటిలోనే తుది శ్వాస విడిచారు. బొంబాయిలో జూబ్లీ ఉత్సవాల సందర్భంగా బహుమతి పొందిన తర్వాత ఫాల్కే పేదరికంతోనే స్వగ్రామం చేరుకున్నాడు. దాదాపు అందరూ మర్చి పోయిన తరుణంలో 1944, ఫిబ్రవరి 16 న తుది శ్వాస విడిచాడు. 90 సినిమాలను నిర్మించిన భారతీయ సినిమా పితామహుడు దరిద్రంతోనే కన్నుమూసినా, ఈ నాటికీ అతని జీవన మూల్యాలు ఆదర్శంగా, స్ఫూర్తినిచ్చేవిగానే ఉన్నాయి. అతని పేరు మీద జాతీయ అవార్డుల సంరంభం ప్రతి యేటా జరుగుతున్నా, అతని జీవిత చరమాంకం ఎంతటి దైన్యావస్థలో గడిచిందో ఎవరూ తలచకపోవటం శోచనీయం.

## నేడు ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు

## బప్పిలహిరి వర్ధంతి



1952 నవంబరు 27న కోల్‌కతాలో పుట్టారు బప్పీలహరి, ఆయన అసలు పేరు అలోకేష్ లహరి. 3 సంవత్సరాల వయస్సులో తబలా వాయించడం ప్రారంభించి అటు బాలీవుడ్‌ను, ఇటు సౌత్‌లో ముఖ్యంగా తెలుగు తమిళం,కన్నడ పరిశ్రమలో లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్‌గా, సింగర్‌గా అభిమానుల గుండెల్లో గూడు కట్టుకున్నారు. తన తుది శ్వాసవరకూ మ్యూజిక్ ప్రాణంగా బతికిన లెజెండ్ ఆయన. డిస్కో, ఎనర్జిటిక్ సాంగ్స్‌కు పెట్టింది పేరు బప్పీలహరి. డిస్కో డాన్సర్, నమక్ హలాల్, హిమ్మత్ వాలా, షరాబీ, డర్టీ పిక్చర్ లాంటి అనేక మూవీల్లోని పాటలతో బాలీవుడ్‌ను ఉర్రూతలూగించిన బప్పీ దా సింహాసనం సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. బప్పీదా అనగానే సింహాసనం సినిమాలో ఆకాశంలో ఒక తార పాట గుర్తొస్తుంది. అలాగే బాలకృష్ణ రౌడీ ఇన్స్పెక్టర్, నిప్పురవ్వ , చిరంజీవి గ్యాంగ్ లీడర్, బిగ్ బాస్, స్టేట్ రౌడీ మూవీల్లోని పాటలు సూపర్ హిట్ అయ్యాయి. అలాగే మోహన్ బాబుకు రౌడీగారి పెళ్లాం, పుణ్యభూమి నా దేశం, బ్రహ్మ లాంటి సినిమాలకు ట్యూన్స్ అందించారు బప్పీ. బప్పీ మ్యూజిక్ అయినా, పాటలైనా ఎప్పటికీ ఎవర్ గ్రీనే. డిస్కో, ఫాస్ట్ బీట్స్, వెస్ట్రన్, క్లాసిక్ మిక్స్‌డ్ ట్యూన్స్‌తో ఆడియన్స్ మైమరిచిపోయారు.

ముఖ్యంగా 70, 80 90వ దశకంలో తన సంగీతంతో సంచలనం సృష్టించారు. చివరగా 2020లో భాగి 3లోను, రవితేజ హీరోగా నటించిన డిస్కో రాజా సినిమాలో టైటిల్ సాంగ్ పాడారు. ఆయన మ్యూజిక్‌కు ఎలాంటి వారైనా స్టెప్స్ వేయాల్సిందే. ఐయామ్ ఏ డిస్కో డ్యాన్సర్ అంటూ డిస్కో సాంగ్స్‌తో యూత్‌ను ఉర్రూత లూగించారు.

1986లో 33 సినిమాలకు 180కి పైగా పాటలను రికార్డ్ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నారు. కేవలం ర్యాక్, ర్యాప్ సాంగ్స్ మాత్రమే కాదు ఆశా భోంస్లే ,లతా మంగేష్కర్, కిషోర్ కుమార్ పాడిన ఎన్నో మధురమైన పాటలను కూడా ఆయన స్వరపరిచారు. 1983-1985 కాలంలో జితేంద్ర ప్రధాన హీరోగా నటించిన 12 సూపర్-హిట్ సిల్వర్ జూబ్లీ సినిమాలకు కంపోజ్ చేసి రికార్డ్ సృష్టించారు. 2014 ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లోని శ్రీరాంపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ తరపున పోటీచేసి ఓడిపోయారు. తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆయన ముంబై లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిబ్రవరి 15న కన్నుమూశారు.

# అరుల్మిగు మురుగన్ ను దర్శించుకున్న పవన్ కళ్యాణ్



తిరుత్తణి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం తిరుత్తణి అరుల్మిగు మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. శ్రీ వల్లీ దేవసేనా సమేతుడైన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి శాంతమూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. తిరుత్తణి శ్రీ మురుగన్ దర్శనంతో పవన్ కళ్యాణ్ షష్ఠ సుబ్రహ్మణ్య క్షేత్ర యాత్ర పరిపూర్ణమయ్యింది. శ్రీ పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన తనయుడు అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యులు ఆనంద్ సాయి, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ఉన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడం -ఎమ్మెల్సీ కవిత



**ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి** అక్రమ కేసులకు భయపడమని ఎమ్మెల్సీ అన్నారు. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం. 14నెలల పాలనలో దొంగహామీలే తప్ప

# నకిలీపత్రాలతో భూ కబ్జాకు యత్నం

**ప్రజాబలం ప్రతినిధి** కరీంనగర్ లో నకిలీపత్రాలు సృష్టించి తప్పుడు సరిహద్దులతో మోసం చేసిన 13 మందిపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అందులో నలుగురిని అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపించారు. కట్టరాంపూర్ లో సర్వేనెంబర్ 954 లో బూరుగుపల్లి వెంకటేశ్వరరావుకు చెందిన 38 గుంటల భూమిని కాజేయాలనే దురుద్దేశంతో 2014లో మొగ్దుంపూర్ కు చెందిన బల్మూరి రమణారావు, గణేష్ నగర్ కు చెందిన దాసరి సంజీవ రెడ్డి, దాసరి బుచ్చి మల్లారెడ్డి, మహమ్మద్ బషీర్ లు ముఠాగా ఏర్పడి పక్కనే భూమి ఉన్న పంతంగి రామచంద్రరావుతో కుమ్మక్కై తప్పుడు పత్రాలు సృష్టించి ఒకే రోజున 41 గుంటలను పలు భాగాలుగా విభజించుకొని పదిమంది పేరిట తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. భూ అక్రమణపై వెంకటేశ్వరరావు పోలీసులను ఆశ్రయించగా నకిలీ దృవపత్రాలు సృష్టించేందుకు సహకరించిన ఎస్సారెస్పీకి చెందిన ఇద్దరు అధికారులతో పాటు 13 మందిపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం బల్మూరి రమణారావు, దాసరి సంజీవ రెడ్డి, దాసరి బుచ్చిమల్లారెడ్డి, మహమ్మద్ బషీర్ లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు సిఐ కోటేశ్వర్ తెలిపారు. మిగతావారు పరారీలో ఉన్నారని త్వరలోనే పట్టుకుంటామని

# చోరీ ముఠా అరెస్టు

## నిందితులు ముగ్గురూ మహిళలే

భువనగిరి రద్దీ ప్రాంతాలే టార్గెట్ గా చోరీలకు తెగబడుతున్న ముగ్గురు సభ్యులు గల ముఠాను భువనగిరి టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడ్డ నిందితుల నుంచి 8 తులాల బంగారం, 20 వేల నగదు రికవరీ చేశారు. ఆంధ్రప్రదేశ్ విజయవాడ కు చెందిన ముగ్గురు మహిళలు, చిన్న పిల్లల్ని వెంట తీసుకెళ్ళి ఎవరికి అనుమానం రాకుండా చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిపై జిల్లాలో పలు చోరీ కేసులు నమోదైనట్లు డీసీపీ రాజేష్ చంద్ర వివరించారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్టు ఆయన తెలిపారు..

# అరుల్మిగు సోలైమలై మురుగన్ సేవలోపవన్ కళ్యాణ్

## పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అధికారులు

## క్షేత్ర విశిష్టతను వివరించిన అర్చకులు



మధురై షష్ఠ షణ్ముఖ క్షేత్ర యాత్రలో భాగంగా శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన పలముదిర్చోలై అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్లు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పూలమాలలు, శాలువాతో సత్కరించి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా మురుగన్ కు పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం క్షేత్ర విశిష్టతను ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ కి వివరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి సీఎం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి , గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వాణిజ్య యుద్ధం తప్పదా....

అమెరికా కొత్త అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించడంతో ఆయా దేశాలు దీటుగా స్పందిస్తున్నాయికెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం, చైనాపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల నిర్ణయం తీసుకున్నారు.దీంతో కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో అమెరికా వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా సుంకాలకు సిద్ధంగా ఉన్నామని ట్రూడో చెప్పారు.మరోవైపు మెక్సికో, చైనా కూడా అమెరికా ప్రభుత్వ నిర్ణయానికి దీటుగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించాయి.వ్యవస్థ, ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని ట్రూడో అభిప్రాయపడ్డారుకెనడాకు సంబంధించిన చాలా వస్తువులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు అమెరికా ధృవీకరించింది. ఇంధనంపై 10 శాతం సుంకం కూడా విధిస్తున్నారు, ఫిబ్రవరి 4 నుంచి ఇవి అమలులోకి రానున్నాయి.కెనడా, మెక్సికో సరిహద్దుల నుంచి అమెరికాకు ఫెంటానిల్ డ్రగ్ వస్తోందని ట్రంప్ పదే పదే ఆరోపిస్తున్నారు.ఫెంటానిల్ కారణంగా అమెరికా ఈ నిర్ణయం తీసుకుందా? అని విలేఖరులు ప్రశ్నించగా ట్రూడో స్పందిస్తూ.. అమెరికా-కెనడా సరిహద్దు 'ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన, బలమైన వాటిలో ఒకటి' అన్నారు.కెనడా, మెక్సికో, చైనానుంచి అమెరికాకు దిగుమతయ్యే అన్ని రకాల వస్తువులపై సుంకాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ద్వారా కొత్త రకం వాణిజ్య యుద్ధానికి అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ తెరతీశారు. ఇప్పటికి సుంకాల పెంపు ఈ మూడు దేశాలకే పరిమితమైనా, రాగల కాలంలో భారత్‌తోపాటు మరికొన్ని దేశాలకూ వర్తింపజేసే ప్రమాదం కనబడుతోంది. అధ్యక్షపదవిలోకి వచ్చీరాగానే కొలంబియాపై సుంకాల మోత మోగించిన ట్రంప్, ఆ తర్వాత తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు చిరకాలంగా తమతో వాణిజ్య భాగస్వాములుగా కొనసాగుతున్న మెక్సికో అండ్ కో పై ముందూవెనకా ఆలోచించకుండా సుంకాలు విధించడంతో అమెరికా వాణిజ్య విధానం విమర్శలకు గురవుతోంది. సుంకాల విధింపునకు ట్రంప్ చెబుతున్న కారణాలు వాణిజ్యానికి సంబంధం లేనివే కావడం గమనార్హం.కెనడా, మెక్సికో దేశాలు అక్రమ వలసలను అరికట్టటం లేదని, నిషేధిత ఫెంటానిల్ మాదకద్రవ్యం అమెరికాలోకి అక్రమంగా తరలిస్తున్న ముఠాలకు చైనా ముకుతాడు వేయడం లేదన్నవి ట్రంప్ చెబుతున్న కారణాలు. కెనడా, మెక్సికోలు అమెరికాకు దీర్ఘకాలిక మిత్రదేశాలు మాత్రమే కాదు, అమెరికాకు జరిగే ఎగుమతుల్లో చైనా తర్వాత ఈ రెండింటిదే సింహభాగం. ఈ దేశాలనుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున సుంకాలు విధించిన ట్రంప్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు వడ్డించారు. పైగా, సుంకాల విధింపునకు జాతీయ ఆర్థిక అత్యయిక స్థితిని విధించడం గమనార్హం. అమెరికాకు అక్రమంగా వలస వచ్చినవారి వల్ల స్వదేశీయుల ప్రయోజనాలు దెబ్బతింటున్న మాట వాస్తవం. అలాగే చైనానుంచి అక్రమ మార్గంలో వస్తున్న ఫెంటానిల్ కారణంగా అమెరికన్ యువత ప్రాణాలమీదకు తెచ్చుకుంటోందన్న ఆయన ఆక్రోశం కూడా అర్థం చేసుకోదగినదే. అయితే, చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సమసిపోయే ఈ సమస్యలను భూతద్దంలోంచి చూడటమే ట్రంప్ చేస్తున్న పొరబాటు. తాను అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు, వాహనాలు, చమురు ధరలను భూమార్గం పట్టిస్తానంటూ నమ్మబలికిన ట్రంప్, ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూండటమే విచిత్రం.సుంకాల పెంపువల్ల అక్రమ వలసలు ఏమాత్రం తగ్గుతాయో, ఫెంటానిల్ అక్రమ రవాణాకు ఏమేరకు ముకుతాడు పడుతుందో తెలియదుగానీ, ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం వికటిస్తే, ధరలు భారీగా పెరిగి, ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం లేకపోలేదు. ట్రంప్ నిర్ణయం వల్ల ప్రస్తుతం 2.9 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం మరో 0.4 శాతం పెరిగే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికన్లను రక్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతూనే, వారు కొంత ఇబ్బంది పడే అవకాశాలు లేకపోలేదని అగ్రరాజ్యాధినేత స్వయంగా అంగీకరించడం గమనార్హం. తమ దేశం అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధమనే ధీమాతో ఆయన ఉన్నట్లుగా కనబడుతోంది. కానీ, పేరుకు అగ్రరాజ్యమే అయినా చమురు సహా పలు ఉత్పత్తుల కోసం అగ్రరాజ్యం అనేక దేశాలపై ఆధారపడుతోందన్నది తోసిపుచ్చలేని నిజం. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవడం ప్రజాస్వామిక దేశాలు అనుసరించే ప్రాథమిక సూత్రం. అయితే డొనాల్డ్ ట్రంప్‌కు చర్చలపై అంతగా నమ్మకం ఉన్నట్లు కనబడదు. దూకుడుగా ప్రవర్తించడం.బెదిరింపుల ద్వారా, ఆంక్షలు విధించి కట్టడి చేయడంద్వారా ఎదుటివారిని దారికి తెచ్చుకోవాలన్నది ఆయన సిద్ధాంతం. తాను అధికారంలోకి రాకముందే యుద్ధానికి ముగింపు పలకాలంటూ ఇజ్రాయెల్, హమాస్‌లను హెచ్చరించడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సుంకాల పెంపుపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేస్తామని చైనా హెచ్చరించింది. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థనే ఖాతరు చేయని ట్రంప్, డబ్ల్యుటిఓ ఆదేశాలను శిరోధార్యంగా భావిస్తారని అనుకోలేం. ఈ సందర్భంగా మిన్నెసోటా గవర్నర్ అమీ క్లోబుచర్ అన్న మాటలు ప్రస్తావనార్హం. 'ట్రంప్ వచ్చాక గందరగోళం పెరిగింది. అవినీతి పెరిగింది. కోడిగుడ్ల ధరలు సైతం పెరిగాయి.ఇప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థకు కావలసింది ఇది కాదు. ఉలిని వాడటానికి బదులు ఆయన పెద్ద సుత్తిని వాడుతున్నారు' అంటూ చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేకపోలేదు. గోటితో పోయేదానికి ట్రంప్ గొడ్డలి వరకూ తీసుకువెళ్తున్నారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందంటూ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం ద్వారా నష్టనివారణ చర్యలు చేపట్టింది. వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్న ప్రధాని మోడీ.. ట్రంప్‌తో జరిపే ద్వైపాక్షిక చర్చలలో సుంకాల పెంపు సమస్యతోపాటు అగ్రరాజ్యంతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందడుగు వేయాలి.

## ఆర్‌ఆర్‌ఆర్ బాధితులను ఆదుకోవాలి



**ప్రజాబలం ప్రతినిధి** యాదాద్రి భువనగిరి ఖమ్మం లో జరిగే బిసి రౌండ్ టేబుల్ సమావేశానికి పర్యాటకు వెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు చౌటుప్పల్ లో మాజీ ఎమ్మెల్యే కూసుకునీట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

కవిత మీడియాతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే గా వున్నారు. ఈ ప్రాంత ఆర్‌ఆర్‌ఆర్ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు..అయిన పట్టించుకోవడం లేదు. ఆర్‌ఆర్‌ఆర్ రైతులకు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటానని తెలిపారు..కానీ మాట మార్చారు.. అధికారంలో వచ్చి 14 నెలలు అవుతున్న ఆ రైతుల సమస్యలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆర్‌ఆర్‌ఆర్ ఖీ లో బాధితులను సమస్యలను తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆర్‌ఆర్‌ఆర్ బాధితుల విషయంలో చొరవ తీసుకోవాలని కొరుతున్నా. ప్రజల పక్షణ పోరాటం చేసేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమే. .పోరాటం వల్లనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె అన్నారు.

## గండిపేట లో శ్రీ ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న సంగీత దర్శకుడు కోటి దంపతులు

### సాధారంగా స్వాగతం పలికిన ఆలయ అధికార యంత్రాంగం

### ఆ శివుడి కటాక్షం భక్తజనకోటిపై ఉండాలని ఆకాంక్షించిన కోటి దంపతులు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేటలో గండిపేట గండి మైసమ్మ దేవస్థానాన్ని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కోటి కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయ పున: ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆయన తన సతీమణితో కలిసి వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అతి పురాతనమైన, ప్రాచీనమైన మైసమ్మ అమ్మవారి సమీపంలో అంతే ప్రాచీనమైన స్వామి వారు కొలువై ఉండటం విశేషం. సంకల్పించిన మాత్రాననే అత్యంత వేగంగా ఆలయనిర్మానాన్ని స్వామి అనుగ్రహం చే పూర్తి చేసుకోవడం జరిగింది. అత్యంత మహిమాన్వితమైన చంద్రరేఖ యుక్తమైన విరాజిల్లుతున్న స్వయం వ్యక్తమైన సాలగ్రామ శివలింగాన్ని ముక్తేశ్వర స్వామి నామధేయమున ప్రతిష్టించుకోవడం అదృష్టమని ప్రముఖ సంగీత దిగ్గజం అయిన కోటి పేర్కొన్నారు.అయన ఆలయానికి రావడంతో ఆలయ అధికార యంత్రాంగం సాదరంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమీద ఇంత అద్భుతంగా ఇంత వేగంగా ఆలయాన్ని నిర్మించుకోవడం విశేషమని తెలియజేశారు. ఇంత అద్భుతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించడం నిజంగా ఈశ్వరుని కటాక్ష మహత్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తజనకోటికి ఆయన అభినందనలు చెప్పారు. ఇక్కడికి రావడం తనకు కూడా ఎంతో ఆనందంగా ఉందని, తాను కూడా గండిపేట వాసినేనని చెప్పారు .గండిపేట తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడం పట్ల ఆనందంగా ఉందని కూడా చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈశ్వరుని కటాక్షం పొందాలని కోటి గారు హృషి సినీ వరల్డ్ ఛానల్ ప్రతినిధులు ఉప్పు వీరాంజనేయులు మరియు ఆకుల నరసినీగా రావుతో మాట్లాడుతూ ఆకాంక్షించారు. ఇంత అద్భుతంగా కొండమీద ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని ఊహించలేదని , ఇది నిజంగా దైవ సంకల్పం మరియు

### డంపింగ్ యార్డ్ వ్యతిరేకరిస్తూ 11 రోజుకు చేరిన రైతు జేఏసీ నిరసనలు

**సంగారెడ్డి జిల్లా,ప్రజాబలం ప్రతినిధి** గుమ్మడిదల మండలం ప్యారానగర్ లో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ డంపింగ్ యార్డు ముట్టడికి స్థానిక మహిళలు,రైతులు, మరియు జేఏసీ నాయకులు ప్రయత్నించారు. అందోళనకారులను పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించారు. డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా రైతుల అందోళన పదకొండవరోజుకు చేరింది.

### వల్లభనేని వంశితో భార్య ములాఖత్

విజయవాడ సబ్ జైలులో వంశీతో అయన భార్య పంకజశ్రీ శనివారం ములాఖత్ అయ్యారు. తరువాత పంకజశ్రీ మీడియాతో మాట్లాడారు. విజయవాడ సబ్ జైల్లో వంశీకి ప్రాణహాని ఉంది. వంశీని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు.. వెన్నునొప్పితో వంశీ బాధపడుతున్నారు. నా భర్తను మానసికంగా కుంగదీస్తున్నారు. వంశీ ఉన్న బ్యారక్ లో 60 సీసీ కెమెరాలు పెట్టారు. నా భర్త హెల్త్ బాగుందంటూ వైద్యులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కోర్టుకు వెళ్తాం. కేవలం రూ. 20,000 కోసం తప్పుడు కేసులు పెట్టి టార్చర్ పెడుతున్నారు. జగన్ ఫోన్ చేసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు.. వచ్చే వారం కలుస్తానని జగన్ చెప్పారని అన్నారు.

### తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద తీవ్ర ఉద్రిక్తత

**ప్రజాబలం ప్రతినిధి** మెదక్ తుప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ దగ్గర శనివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం నాడు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సిఆర్పీలు మృతి చెందారు. వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చురి వద్ద ఆందోళనకు సిఆర్పీలు దిగారు. మృతదేహాల తరలింపును అడ్డుకున్నారు. పోలీసులు భారీగా మోహరించారుఏ.ఒక దశలో అందోళనకారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

### గుర్తు తెలియను మహిళ మృతదేహం లభ్యం

**ప్రజాబలం ప్రతినిధి** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి కైతలాపూర్ లో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం అయింది. విషయం తెలియగానే సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది చేరుకున్నారు. మృతదేహం కుళ్లి పోయిన స్థితిలో లభించింది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ ఆర్టీజన్లను శాశ్వత ఉద్యోగులుగా తీసుకోవాలి

**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ విద్యుత్తు శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లుగా గుర్తించాలని శాశ్వత ఉద్యోగులుగా పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణా స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ కోరారు. ఎన్నో ఏళ్ళుగా అతి తక్కువ జీతాలకు పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ వర్కర్లను పట్టించుకునేనాథుడే లేడన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2వేల మంది స్వీపర్స్, డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులు ఉన్నారన్నారు. ఈ నెల 20న చలో విద్యుత్ సౌదా కార్యక్రమం విజయవంతం చేసేందుకు జీటీఎస్ కాలనీలోని యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఐటీఐ చేసిన ఆర్టిజన్లకు జె. ఎల్.ఎం. జె.పి.ఎ ఇవ్వాలని, డిగ్రీ, పీజీ విద్యా అర్హత ఉన్నవారికి జూనియర్ అసిస్టెంట్స్, డిప్లమా చేసిన వారికి సబ్ ఇంజినీర్స్, పదోతరగతి, ఇంటర్ చదువుకున్న వారికి ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

### సీఎం రేవంత్ రెడ్డి ఒక మూర్ఖుడు

### మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి హాట్ కామెంట్స్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** యంకర్..సీఎం రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీలో కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా నాగయ్య ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు పోటీలకు జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తోటి నాయకులను గౌరవించాలి అనే చోటు లేని ఒక మూర్ఖుడు తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ఉన్నాడని మండిపడ్డారు. సంవత్సర కాలంలోనే ప్రభుత్వాన్ని నడిపించలేని స్థితికి వచ్చి బొక్క బోర్ల పడ్డాడని అన్నారు. కేసీఆర్ ముందు బొక్క బోర్లా పడి కేసీఆర్ కాళ్ళ పట్టుకునే పరిస్థితిలో ఉన్నాడని అన్నారు. రేవంత్ రెడ్డికి అన్ని మార్గాలు మూసుకుపోయాయని సొంత పార్టీలోనే రేవంత్ రెడ్డి పై నేతలు తిరిగి పడుతున్నారన్నారు. సొంత పార్టీ నేతలే రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయికి దిగజారి పోయాడని ఆరోపించారు. ఆరు నెలలుగా కాంగ్రెస్ పార్టీ అధినాయకుడైన రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కూడా రేవంత్ రెడ్డికి దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉన్న కాలం అంతా దోచుకోవడానికి, దాచుకోవడానికి, సొంతవారికి కట్టబెట్టడానికి సమయం సరిపోతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే రోజులు దగ్గరకు

## జయలలిత ఆస్తులు సర్కారర్పణం

### 468 రకాల బంగారం, వజ్రాలు 700 కిలోల బరువున్న వెండి ఆభరణాలు, 740 ఖరీదైన చెప్పులు, 10344 పట్టు చీరలు



చెన్న, ఫిబ్రవరి 15, (న్యూస్ పల్స్) ఏఐడీఎంకేలో కీలకంగా ఉన్న దివంగత జయలలిత 1991లో తొలిసారి తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1996లో అధికారంలోకి వచ్చిన డీఎంకే హయాంలో ఆమె ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని ఆరోపిస్తూ కేసు నమోదైంది. జయలలిత దత్తపుత్రుడిగా చెప్పబడే సుధాకరన్ వివాహం 1995లో ఒక వేడుకగా అంగరంగవైభవంగా జరిగింది. ఆతర్వాత డీఎంకే అధికారంలోకి రాగానే అవినీతి అక్రమాల కేసు నమోదైంది. జయలలితతోపాటు ఆమె సన్నిహితురాలు శశికళ, సుధాకరన్, ఇళవరసి నలుగురిపై కూడా నమోదైంది. కేసు విచారణ తమిళనాడులో ఉంటే ప్రభావితం ఉంటుందన్న పిటిషన్ తో కర్ణాటక కోర్టుకు బదిలీ కాగా అక్కడే విచారణ జరిగింది. ఈ కేసును బెంగళూరులోని ప్రత్యేక కోర్టు దర్యాప్తు చేస్తుండగా, 2014లో వారందరికీ నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. కర్ణాటక హైకోర్టు అప్పీలు చేయడంతో శిక్షను రద్దు చేసింది. కానీ ఈ ఉత్తర్వును కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు.జయలలిత సహా నలుగురికి బెంగళూరు ప్రత్యేక కోర్టు విధించిన శిక్షను సుప్రీంకోర్టు సమర్థించింది. కానీ సుప్రీంకోర్టు తీర్పు రాకముందే, జయలలిత అనారోగ్యంతో డిసెంబర్ 5, 2016న మరణించారు. దీని తరువాత, ముగ్గురూ ? శశికళ, ఇళవరసి. సుధాకరన్ బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు. వారి మొత్తం శిక్ష పూర్తయిన తర్వాత వారిని విడుదల చేశారు.జయలలితపై ఉన్న ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో, ఆమె ఆస్తులన్నీ 2004లో కర్ణాటక ప్రభుత్వ ఖజానాకు బదిలీ అయ్యాయి. మొదట తమిళనాడులో ఉన్న కేసును కర్ణాటకకు బదిలీ చేసి, అక్కడ స్వాధీనం చేసుకున్న వస్తువులను కూడా అక్కడికే తీసుకెళ్లారు. ప్రస్తుతం బెంగళూరులోని ప్రభుత్వ ఖజానాలో జయలలిత ఆస్తుల్లో పది వేల చీరలు, 750 జతల చెప్పులు, ఖరీదైన గడియారాలు, బంగారు, వజ్రాల ఆభరణాలు ఉన్నాయి.

తాజాగా సీబీఐ కోర్టు జయలలిత నుంచి స్వాధీనం చేసుకున్న 27 కిలోల నగలు, 1562 ఎకరాల భూమిని ఫిబ్రవరి 14- 15 తేదీలలో తమిళనాడు అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని ఆదేశించింది. నగలు సహా పత్రాలను తీసుకెళ్లడానికి ఆదేశాలు వచ్చాయి.. దీంతో తమిళనాడు నుంచి ఏసీబీ అధికారులు పెట్టెలతో బెంగళూరుకు రావాలని ఆభరణాలను భద్రంగా తీసికువెళ్లేందుకు తగినంత భద్రత ఉండాలని.. ఆభరణాలను అంచనా వేయడానికి అప్రైజర్లు తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులు సూచించారు.. ప్రతిదీ సరిచూసుకున్న తర్వాతే వాటిని ఏసీబీ అప్పగించాలని కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించిన భద్రతా పనులను కర్ణాటక పోలీసులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించింది. శుక్రవారం బెంగళూరు లో తమిళనాడు నుంచి వచ్చిన అధికారులకు.. జయలలితకు చెందిన ఆభరణాలు, వస్తువులు.. ఆస్తుల పత్రాలను అప్పగించారు.జయలలిత ఆభరణాలను తిరిగి ఇచ్చే ప్రక్రియలో తమిళనాడు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజిపి విజిలెన్స్ హాజరయ్యారు. ఆభరణాలను తీసుకెళ్లడానికి 6 ట్రంక్‌లను తీసుకురాగా కోర్టు ఆదేశాలతో వీడియోగ్రాఫర్, ఫోటోగ్రాఫర్‌ను తీసుకువచ్చారు. అధికారులు ఈరోజు కోర్టులోని వస్తువులను స్టాక్ చేస్తున్నారు. కర్ణాటకకు రూ. 5 కోట్ల వ్యాజ్య రుసుము ఇంకా చెల్లించాల్సి ఉంది. పట్టుచీరల విలువ కట్టేందుకు ాఖఖ కిరణ్ టెక్స్‌టైల్స్ ప్రతినిధులు, న్యాయవాదులు హాజరయ్యారు.జయలలితకు చెందిన వస్తువుల్లో 468 రకాల బంగారం, వజ్రాలు పొదిగిన ఆభరణాలు ఉన్నాయి. 700 కిలోల బరువున్న వెండి ఆభరణాలు, 740 ఖరీదైన చెప్పులు, 10344 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీల సెట్లు, 8 ఎఅఖీలు, 1 వీడియో కెమెరా, 4 అఆ ప్లేయర్లు, 2 ఆడియో డెక్‌లు, 24 టూ-ఇన్-వన్ టేప్ రికార్డర్, 1040 వీడియో క్యాసెట్లు, 3 ఇనుప లాకర్లు ఉన్నాయి

# కుంభమేళలో చార్జింగ్ తో లక్షల ఆదాయం

లక్నో, ఫిబ్రవరి 15, (న్యూస్ పల్స్) ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా జరుగుతున్న విషయం తెలిసిందే. 144 ఏళ్లకు ఒకసారి జరిగే మహా కుంభ మేళాకు భక్తులు కోట్ల సంఖ్యలో పోటెత్తుతున్నారు. కుంభ మేళాలో పాల్గొని పవిత్రమైన త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇంకా చాలా మంది భక్తులు దేశ నలుమూలల నుంచి, అలాగే విదేశాల నుంచి కూడా కోట్ల మంది కుంభ మేళాలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్‌కు పయనమవుతున్నారు. కుంభ మేళాకు ఇంత పెద్ద ఎత్తున భక్తులు వస్తుండటంతో చాలా మంది చిరు ఉద్యోగులకు మంచి ఆదాయం కూడా సమకూరుతుంది. అంతమందికి అవసరమైన భోజనం, ఇతర చిన్న చిన్న అవసరాలను తీరుస్తూ, సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ కొన్ని వందల మంది మంచి ఆదాయం అందుకుంటున్నారు. ఇప్పటికే ప్రయాగ్ రాజ్ చుట్టుపక్కల వాళ్లు కుంభ్ నగర్‌లో ఏదో ఒక చిన్న వ్యాపారం పెట్టుకున్నారు. అయితే ఓ కుర్రాడు మాత్రం చాలా డిఫెరెంట్‌గా ఆలోచించి.. ఫోన్ ఛార్జింగ్ బిజినెస్ పెట్టాడు. ఈ కాలంలో ఫోన్ లేని వాళ్లు ఎవరున్నారు చెప్పండి. అయితే ఎక్కడెక్కడి నుంచో వచ్చిన చాలా మంది భక్తులు ఫోన్‌లో ఛార్జింగ్ కోసం ఈ కుర్రాడి చుట్టూ గుమ్మిగూడుతున్నారు. ఒక్క ఫోన్‌కు గంట సేపు ఛార్జింగ్ పెట్టినందుకు రూ.50 తీసుకుంటున్నాడు. అలా ఒకేసారి ఓ 25 ఫోన్లకు ఛార్జింగ్ పెట్టేలా సాకెట్‌లు ఏర్పాటు చేసుకున్నాడు. ఎంత కాదన్న గంటకు వెయ్యి రుపాయాల పైనే సంపాదిస్తున్నాడు. రోజులో కనీసం 12 గంటల పాటు ఈ బిజినెస్ నడిపిస్తూ రెండు చేతులా ఇన్‌కమ్ పొందుతున్నాడు. ఈ మొబైల్ ఛార్జింగ్ బిజినెస్ ఐడియా సూపర్ అంటూ నెటిజన్లు కూడా ప్రశంసిస్తున్నారు. ఏఎజీశ్రీజీతీజీఎబిఎజీటజీలబిజీశ్రీజీఎజూబీతీ01 అనే ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో ఈ మొబైల్ ఫోన్ ఛార్జింగ్‌కు సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. అది క్షణాల్లో వైరల్‌గా మారింది. కుంభ మేళా పుణ్యమా అని ఈ కుర్రాడు మంచి ఆదాయం పొందుతున్నాడు.

# మోడీది సరే... రాహుల్ సంగతేంటీ

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 15,** తెలంగాఫ సీఎం రేవంత్‌ర్డె.. ప్రధాని నరేంద్ర మోదీ కులంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన బీసీ కాదని, కన్వర్టెడ్ బీసీ అని ఆరోపించారు. తన సామాజికవర్గాని బీసీల్లోకి మార్చి తాను బీసీగా చెప్పుకుంటున్నాడని పేర్కొన్నారు. మోదీకి బీసీలు అంటే గౌరవం లేదని విమర్శించారు. దీంతో బీజేపీ నేతలు మండిపడుతున్నారు. రేవంత్‌కు ఇచ్చి పడేస్తున్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశం లేకనే సీఎం ప్రధానిపై విమర్శలు చేస్తున్నారని మండిపడుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మరో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీ కులంపై వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ప్రధాని మోదీపై సీఎం చేసిన పరిశోధన పూర్తిగా విఫలమైందన్నారు. 1994లో గుజరాత్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్ను ?పడే మోదీ కులాన్ని బీసీల జాబితాలో చేర్చిందని గుర్త చేశారు. ఈ విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తించలేకపోయారని మండిపడ్డారు.

ఇదే సమయంలో మోదీ కులంపై మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఏ కులానికి చెందిన వారు. ఆయన మతం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు సీఎంకు రాహుల్ కులం, మతం తెలుసా అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ తాతా ఫిరోజ్ జహంగీర్‌అని గుర్తు చేశారు. హిందూ సంప్రదాయంలో తండ్రి కులానే అందరూ పటిస్తారని, ఎవరూ చట్టపంగా మతం మార్చుకున్నారో అనే చర్చ చేయాలంటే సీఎం రేవంత్‌రెడ్డి 10 జన్‌పథ్ నుంచి మొదలు పెట్టాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి ప్రయత్నాలని ఎద్దేవా చేశారు. బీసీ జాబితాలో ముస్లింలు ఉండొద్దని స్పష్టం చేశారు. ఇక రేవంత్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. మోదీపై తప్పుడు ప్రచారం చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతావంటూ హెచ్చరించారు. రేవంత్ తన పదవి కాపాడుకునేందుకు మోదీపై నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశానికి బీసీ కులానికి చెందిన మోదీ ప్రధానిగా ఉండడం ఓర్వలేకనే రేవంత్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో రాహుల్ మోదీపై చేసిన వ్యాఖ్యలతో ఎంపీ పదవికి ముప్పు తెచ్చుకున్నారని, ఇప్పుడు సీఎం రేవంత్ కూడా అదే చేస్తున్నారన్నారు. రేవంత్ వ్యాఖ్యలను బీజేపీ ఎంపీలు ధర్మపురి అరవింద్, ఇతర బీజేపీ నేతలు కూడా ఖండించారు. మోదీ గురించి మాట్లాడే రేవంత్‌రెడ్డి.. ముందుగా రాహుల్ కులం, మతం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు రేవంత్ చేతగాని తనానికి నిదర్శనమని మండిపడ్డారు. కేంద్ర కేబినెట్‌లో 17 మంది బీసీలు ఉన్నారని తెలంగాణ కేబినెట్‌లో కేవలం ఇద్దరే ఉన్నారని గుర్తు చేశారు. దమ్ముంటే

# వల్లభనేని వంశీ స్థానంలో సుంకర పద్మశ్రీ

విజయవాడ, ఫిబ్రవరి 15 గన్నవరం నియోజకవర్గం విషయంలో జగన్మోహన్ రెడ్డి మాస్టర్ ప్లాన్ తో ఉన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి వల్లభనేని వంశీ మోహన్ గన్నవరం నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. ఆయన విదేశాలకు వెళ్లిపోతారని కూడా ప్రచారం నడిచింది. అయితే తాజాగా ఆయన అరెస్ట్ అయ్యారు. ఆయనపై కేసుల మీద కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఈ తరుణంలో ఆయన జైలు నుంచి ఎప్పుడు బయటకు వస్తారో తెలియని పరిస్థితి. అందుకే గన్నవరం నియోజకవర్గ బాధ్యతలను వేరే నేతకు అప్పగించాలని జగన్మోహన్ రెడ్డి డిసైడ్ అయినట్లు సమాచారం. అయితే ఆ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గం అధికం. అందుకే అక్కడ కమ్మ నేత కోసం జగన్ అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో ఓ మహిళ నేతపై ఆయన ఫోకస్ పెట్టారు. ఆమెను తెచ్చి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. 2009 ఎన్నికల్లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వల్లభనేని వంశీ మోహన్. జూనియర్ ఎన్టీఆర్ తో పాటు నందమూరి హరికృష్ణ ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ ఓటమి పలకరించింది. అటు తరువాత గన్నవరం నియోజకవర్గంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. 2014 ఎన్నికల్లో గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2019లో మరోసారి గెలిచారు. కానీ కొద్ది రోజులకే వైసీపీలోకి ఫిరాయించారు. అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు. ప్రస్తుతం వైసీపీకి అక్కడ బాధ్యుడు లేకపోవడం లోటు. గన్నవరం.. కమ్మ సామాజిక వర్గం ప్రాబల్యం ఉన్న నియోజకవర్గం. అందుకే అక్కడ బలమైన నేతను బరిలో దించాలని జగన్ భావిస్తున్నారు. వాస్తవానికి ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి అక్కడ అభ్యర్థి అవసరం అయ్యారు. రకరకాల పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే వల్లభనేని వంశీ టిడిపి నుంచి వైసీపీలోకి ఫిరాయించడంతో.. అప్పటివరకు అక్కడ వైసిపి బాధ్యతలు చూసిన యార్లగడ్డ వెంకట్రావు టిడిపిలోకి వచ్చారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు వంశీ సైతం పెద్దగా పట్టించుకోకపోవడంతో వైసీపీకి ఇన్చార్జ్ అవసరం అయ్యారు. ప్రస్తుతం వైసీపీలోసీనియర్ నేతలు ఎవరూ లేరు. యార్లగడ్డ వెంకట్రావు టిడిపిలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. అయితే ఇప్పుడు వల్లభనేని వంశి స్థానంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేత అవసరం. ఇటువంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నేత సుంకర పద్మశ్రీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చారు. పీసీసీ పీఠం ఆశించారు. కానీ షర్మిల దక్కించుకోవడంతో ఆమెకు నిరాశ ఎదురయింది. ప్రస్తుతం పీసీసీ ఉపాధ్యక్షురాలు గా ఉన్నారు. కానీ షర్మిల తో విభేదించి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. త్వరలో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని ప్రచారం నడుస్తోంది. గన్నవరం ఇంచార్జ్ బాధ్యతలను అప్పగిస్తానని జగన్ ఆమెకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఆమె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక లాంఛనమేనని తెలుస్తోంది.

# గిరిజనులకు దశదిశను బోధించిన సేవాలాల్

**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు సంత్ సేవాలాల్ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్ పేట డివిజన్ లోని బాపూనగర్ లో నిర్వహించిన సేవాలాల్ 286 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గిరిజనులకు దశ దిశ ను బోధిస్తూ సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. జంతుబలిని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టారని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను పండుగ మాదిరిగా

## యాదాద్రిలో బంగారు రాజగోపురం పనులు పూర్తి

**యాదాద్రి ప్రజాబలం ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య విమాన బంగారు రాజ గోపురం పనులు పూర్తికావడం జరిగింది. విమాన రాజు గోపురం ప్రారంభోత్సవం చేసుకొనే వేళ అయిందని ఈవో భాస్కరరావు తెలిపారు. . మహాసంభాభిషేకానికి ఈనెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఆగమ శాస్త్ర ప్రకారం.. 19వ తేదీ నుండి యజ్ఞాలు హోమాలు ఉంటాయని అన్నారు. మహా కుంభాభిషేకం నిర్వహించడం జరుగుతుందని.. ఈ కార్యక్రమానికి దేశ నలుమూలల నుండి చాలామంది ప్రముఖులు దాతలు రానున్నారని ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఈవో తెలిపారు. ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం ఆలయ శుద్ధి కార్యక్రమం ఉంటుందని.. ఆ రోజు భక్తులకు రెండు గంటల పాటు దర్శనాలను నిలిపివేయడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఆలయంలో భక్తుల కోసం పూజా కార్యక్రమాలు ఉంటాయని.. స్వామివారి నిత్య కళ్యాణాన్ని యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని యాదగిరిగుట్ట దేవాలయం ఈవో భాస్కరరావు తెలిపారు.

# మేము అడిగామా..ఉచిత బస్సు

**ప్రజాబలం ప్రతినిధి** రంగారెడ్డి మేము అడిగినమా్ీ( బస్సు పెడితేనే మీకు ఓట్లు వేస్తామని అంటూ ఒక మహిళ మండిపడింది. రెండు గంటలు నిల్చున్నా ఎన్ని బస్సులు వచ్చినా ఆగడం లేదు.. ఫ్రీ బస్సు వల్ల ఎవరికి మేలు జరుగుతుందని బూతులు తిట్టింది. రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ వద్ద బస్సు ఆపేందుకు రెండు గంటలు ప్రయత్నం చేసినా ఒక్క బస్సు కూడా ఆపకపోనడంతో ఆ మహిళ అర్ధ కిలోమీటరు దూరంలో ఉన్న మంచాల మండల ఆఫీసు వద్దకు బస్సు ఎక్కేందుకు నడుచుకుంటూ వచ్చింది. కొద్దిసేపటి తరువాత వచ్చిన బస్సు ఎక్కి డ్రైవర్ ను

# ప్రియురాలి కుటుంబం వేధింపులతో యువకుడు ఆత్మహత్య



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ తాను ప్రేమించిన అమ్మాయి కుటింబికుల టార్చర్ భరించలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన హైదరాబాద్ పాతబస్తీ సంతోష్ నగర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఖలన్దర్ నగర్ లో చోటుచేసుకుంది. ఖలన్దర్ నగర్ కు చెందిన మొహమ్మద్ ఇమ్రాన్ చాంద్రాయణగుట్ట కు చెందిన ఓ అమ్మాయి ఇద్దరు ప్రేమించుకున్నారు ఈ విషయం అమ్మాయి తండ్రి మొహమ్మద్ అబిడ్ అలీ కి తేలవడంతో గత 3 రోజుల క్రిందట ఇమ్రాన్ ఇంటికి వచ్చి మాట్లాడి పెండ్లి విషయం పై చర్చిద్దాం అని వెళ్ళిపోయాడు. నిన్నటి రోజున చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ లో ఇమ్రాన్ తన అమ్మాయిని వేధిస్తున్నాడు అని అమ్మాయితో ఫిర్యాదు చేయించి పోలీస్ స్టేషన్ కు ఇమ్రాన్ ను పిలిపించారు, చాంద్రాయణగుట్ట పోలీసులు కౌన్సెలింగ్ చేసి ఇమ్రాన్ ను ఇంటికి పంపించారు. మనస్తాపానికి గురైన ఇమ్రాన్ ఇంటికి వచ్చి సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన మృతికి కారణం తాను ప్రేమిచిన అమ్మాయి కుటింబికులు, ముఖ్యముగా అమ్మాయి తండ్రి మొహమ్మద్ అబిడ్ అలీ ప్రధాన కారకుడు అని వారి పై చర్యలు చేపట్టాలని పోలీసులకు కోరుతూ తన ఆత్మహత్య నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. సంతోష్ నగర్ పోలీసులు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసిన బద్వేలు టీడీపీ ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి

బద్వేలు. విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసిన బద్వేలు ఇంచార్జి రితీష్ రెడ్డి బద్వేల్ లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

# కల్వచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## పేదవారి కోసం 220 రూపాయలకే ఉచిత కంటి ఆపరేషన్

## గంట వెంకట రమణారెడ్డి , డాక్టర్ శరణ్య మారుతి యాదవ్



కమాన్ పూర్‌లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణారెడ్డి మరియు ప్రకృతి వైద్య నిపుణురాలు, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో తేది.17-02-2025 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా యాదవ్ సంఘ భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకువెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించబడును. అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడును. బయట కార్పొరేట్ ఆసుపత్రిలో ఇట్టి ఆపరేషన్ కి 15 నుండి 20వేల రూపాయలు ఖర్చు అవుతుంది కానీ పేదవారికి సహాయం చేయాలని సంకల్పంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేవలం 220 రూపాయలకే ఇట్టి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. కావున రామగిరి మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డ్ ,మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రాగలరు మరియు రక్త పరీక్షల నిమిత్తము 220 రూపాయలు తెచ్చుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు గంట వెంకటరమణ రెడ్డి 9849655990, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ 9014255745 లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, సభ్యులు తీగల శ్రీధర్ ,మేకల మారుతి యాదవ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్దిని గెలిపించాలి



**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి** ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ, ఖమ్మం, వరంగల్ బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా ద్వారా కోరారు. టీచర్‌గా పనిచేసిన సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని, సత్తా ఉంది కాబట్టే మూడు స్థానాల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలను నెరవేరుస్తామని పేర్కొన్నారు.

# ఏపీ పర్యాటక అభివృద్ధికి మోడీ ప్రభుత్వం నిధులు కేటాయింపు

## బిజెపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్

పిడుగురాళ్ల, "స్వదేశ్ దర్శన్" పథకం కింద ఆంధ్రప్రదేశ్ లో థీమ్ ఆధారిత సర్క్యూట్ ల అభివృద్ధికి 150 కోట్ల రూపాయల మంజూరు చేసినట్లు బిజెపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ శనివారం విలేకరులకు తెలిపారు. "ప్రసాద్ పథకం" కింద అమరావతి టెంపుల్, శ్రీశైలం ఆలయం మరియు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి 125 కోట్ల రూపాయలను మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. విశాఖపట్నంలో అంతర్జాతీయ "క్రూయిజ్ టెర్మినల్" నిర్మాణం కొరకు 96 కోట్ల రూపాయలను మోడీ ప్రభుత్వం మంజూరు చేసినట్లు హనుమంత్ యాదవ్ తెలిపారు.

# మోదీ కులం రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా..?

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ అంశమే రెఫరెండమా: కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్

బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు

మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం

ఈ విషయం తెలిసి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారు.

బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి పంపితే కేంద్రాన్ని ఒప్పిస్తా

రాజాసింగ్ హిందూ ధర్మం కోసం పోరాడే నాయకుడు

ధర్మ పోరాటంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు.

రాజాసింగ్ కు అభ్యంతరాలుంటే అంతర్గతంగా మాట్లాడాలి

మీడియాకు ఎక్కడం సరికాదు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:

రూ.12.75 లక్షల వరకు ఐటీ మినహాయింపుపట్ల టీఎన్జీవో నాయకుల హర్షం

బండి సంజయ్ ను సన్మానించిన టీఎన్జీవో నేతలు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ముస్లింలను బీసీ జాబితాలో కలిపి రిజర్వేషన్ల జాబితాను కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. ప్రజలకు, బీసీ సంఘాలకు ఈ విషయం తెలుసు, అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ శత్రు ఆస్తులు,పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే:

తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై సమీక్ష నిర్వహించాం. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్ శత్రు ఆస్తులు, ఉన్నాయి. చాలా ఆస్తులు ఆక్రమణలు జరిగాయి. వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా పొజిషన్ లో ఉన్న సామాన్య ప్రజలు, రైతులకు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలేమిటి? అనే అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే, రికార్డ్స్ పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరాము. గతంలో పాకిస్తాన్ తో యుద్ధం సందర్భంగా ఇండియా నుండి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారు. అట్లాగే పాకిస్తాన్ నుండి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారు. అయితే ఆ ఆస్తులు పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్ ను కూడా అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించాం. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని అంచనా వేస్తున్నాం. మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని



అధికారులను ఆదేశించాం.

మనిషి పుట్టిన వెంటనే కులం పేరు పెడతామా? రేవంత్ రెడ్డికి అట్లనే చేశారా? ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రధానిపై మాట్లాడేటప్పుడు అవాకులు, చవాకులు మాట్లాడతారా? రేవంత్ విజ&ఝతకే వదిలేస్తున్నా. మోదీ ముమ్మాటికీ బీసీనే. 1994లోనే గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారు. మోదీ సైతం తన తొలి కేబినెట్ లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారు. అట్లాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఇద్దరు మాత్రమే. మరి కుల గుణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ ప్రభుత్వం లెక్క తేల్చింది. అంతకుముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారు. ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు?

అసలు మోదీ కులం గురించి చర్చించాల్సిన అవసరం ఏముంది, ఆ విషయానికొస్తే రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ చేయాలి. ఎందుకంటే రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్. ఆయన తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్. ఇటలీ దేశస్తురాలు. మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారు. రాహుల్ కు ఒక కులం లేదు, మతం లేదు, జాతి లేదు. మరి అట్లా చర్చ చేయాలంటే టెన్ జన్ పథ్ నుండే రాహుల్ కులం, మతం గురించి చర్చ చేద్దామా? దీనికి రేవంత్ ఏం సమాధానం చెబుతారు. రేవంత్ తీరు కొరివితో తలగోక్కోవడమంటే ఇదే. రేవంత్ కు దమ్ముంటే, మోదీ బీసీయా కాదా, రాహుల్ గాంధీ కులం, మతంపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెఫరెండంగా భావిద్దామా?

నేనడుగుతున్నా 6 గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తుంటే వాటిపై చర్చ చేయకుండా, సమాధానం చెప్పకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామన్నరు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. ఉద్యోగులను పీఆర్సీని అమలు చేస్తామన్నారు. కానీ ఏమీ చేయలేదు. నిరుద్యోగుల పక్షాన కొట్లాడి జైలుకు పోయింది బీజేపీ. వాళ్లకు అండగా ఉన్నది బీజేపీ. ఇచ్చిన మాట ప్రకారం రోజ్ గార్ మేళా కింద 9.25 లక్షల ఉదయోగాలను భర్తీ చేసింది బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం. మరి మీరు చేసిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 50 వేల మందికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పుకుంటున్నారు. సిగ్గుండాలే.

బీసీ జాబితాలో ముస్లింలను కలిపితే కేంద్రం ఒప్పుకునే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టి రాజకీయం చేయడానికి రేవంత్ రెడ్డి డ్రామాలాడుతున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. అట్లాగే పూర్తిస్థాయిలో కులగణన చేసి బీసీ జనాభా లెక్క తేల్చాలి. ఆ తరువాత కేంద్రానికి పంపితే ఒప్పించి ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. అంతే తప్ప బీసీ జాబితాలో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే ఒప్పుకునే ప్రసక్తే లేదు. మత రిజర్వేషన్లను వ్యతిరేకించి తీరుతాం. అది తెలిసి కూడా కేంద్రానికి పంపిస్తాం... ఆమోదించాలని మాట్లాడటం విడ్డూరం. అసలు బీసీ జాబితాలో ముస్లింలను కలపడంవల్ల బీసీలకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో, నిధులు కేటాయింపులతో తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమాదముంది. ఇప్పటికే ముస్లింలకు మైనారిటీ కోటాలో లాభం చేకూరుస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కొటాలోనూ లబ్ది పొందుతున్నారు. మళ్లీ బీసీ జాబితాలో కలపడం ఏంది? అట్లా చేస్తే బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి గెలుస్తారు. అప్పుడు బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. ఇగ బీసీలకు చేసిన లాభమేంది? కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. ఒకవర్గానికి మేలు చేసేందుకు బీసీలను రాచిరంపాను పెడుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా తమ ఓటును ఆయుధంగా మార్చుకుని కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరుతున్నా.

కాంగ్రెస్ కులగణన సక్రమమైతే రీ సర్వే ఎందుకు చేస్తున్నారు? తెలంగాణలో 3 కోట్ల 95 లక్షల ఆధార్ కార్డులున్నట్లు నివేదికలున్నయ్. ఆధార్ తీసుకోని వారి శాతం మరో 10 శాతం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే చేసి 3 కోట్ల 70 లక్షల జనాభా ఉన్నట్లు తేల్చడమేంది? మిగిలిన 60 లక్షల మంది ప్రజలేమైపోయారు? కాంగ్రెస్ చంపేసిందా? మీకు దమ్ముంటే ఇంటింటికీ వెళ్లి కుల గణన చేయాలి. ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి కేంద్రానికి పంపాలి. అంతే తప్ప హిందూ జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి నివేదిక పంపుతామంటే ఊరుకునే ప్రసక్తే లేదు.

రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ,

ఒక కులానికే బీజేపీలో పదవులిచ్చారని అనడం కరెక్ట్ కాదు. గత ఎన్నికల్లో బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించింది. అట్లాగే అంతకుముందు బీసీనైన నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారు. బీసీ అయిన లక్ష్మణ్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం తోపాటు పార్లమెంటరీ బోర్డు పదవి ఇచ్చింది. బీసీని సీఎం చేస్తానని ప్రకటించింది కాబట్టి ఓసీ అయిన కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. అయినా పార్టీ నియమనిబంధనల ప్రకారం పదవులిస్తారు. ఏదైనా అభ్యంతరాలుంటే పార్టీలో అంతర్గతంగా చర్చించాలి. అంతే రోడ్డుకు ఎక్కడం సరికాదు. రాజాసింగ్ కు ఇబ్బందులుండొచ్చు. బాధ ఉండొచ్చు. ఆయన కమిట్ మెంట్ ఉన్న నాయకుడు. హిందుత్వవాది. చాలా మంచి వ్యక్తి. అనేక రకాలుగా ధర్మం కోసం పోరాడుతూ ఇబ్బంది పడ్డారు. ఆయన మావాడు ఆయనతో నిన్న మాట్లాడిన ఇకపైనా మాట్లాడతా ఎందుకంటే మా పార్టీ నాయకుడని అన్నారు.

## ఎరువుల కోసం రైతులెవరు ఆందోళన చెందొద్దు

### అధికారులతో మాట్లాడి యూరియా తెప్పిస్తున్నా పెగడపల్లి పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు



పెగడపల్లి జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి పిఎసిఎస్ పరిధి రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందొద్దని, అధికారులతో మాట్లాడి యూరియా కోటాను తెప్పిస్తున్నానని పెగడపల్లి పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు శనివారం తెలిపారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో గల పిఎసిఎస్ ఎరువుల గోదాంను చైర్మన్ రమణారావు శనివారం పరిశీలించి, రైతులతో యూరియా కొరత గురించి వివరించారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చిలుముల రాంచందర్ తో మాట్లాడి యూరియా కొరతను తీర్చాలని చైర్మన్ రమణారావు కోరుతూ వెంటనే నలభై టన్నుల యూరియాను పెగడపల్లి పిఎసిఎస్ కు పంపాలని కోరారు. వెంటనే స్పందించిన వ్యవసాయ శాఖ అధికారి ఆదివారం సాయంత్రం వరకు యూరియాను పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెగడపల్లి పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు మాట్లాడుతూ..... రైతులు అవసరం మేరకే యూరియాను తీసుకెళ్లాలని, అనవసరంగా తీసుకెళ్లి యూరియా కొరత సృష్టించొద్దని సూచించారు. ఈ రబీ సీజన్లో 600 టన్నుల యూరియా కోటా మంజూరు ఉండగా, 320 టన్నుల యూరియాను మాత్రమే పెగడపల్లి పిఎసిఎస్ కు అధికారులు పంపారని, వచ్చిన యూరియాను రైతులకు పంపిణీ చేశామని, మిగిలిన యూరియా కోసం అధికారులను ఒప్పించి తెప్పిస్తున్నామని, ఎప్పుడు యూరియా వస్తే అప్పుడు వెంటనే రైతులకు పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా రమణారావు తెలిపారు.

## స్వచ్ఛభారత్ సేవక్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశ్వర్లు.




తుగ్గలికేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు దృఢ సంకల్పంతో ముందుకు తీసుకువెళుతున్న స్వచ్ఛభారత్ సేవక్ కార్యక్రమంలో దేశంలోని ప్రతి పౌరుడు భాగస్వామ్యులు కావాలని బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశ్వర్లు తెలియజేశారు. శనివారం రోజున మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామం నందు గ్రామ సర్పంచ్ చౌడప్ప అధ్యక్షతన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను పునః ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలు మరియు అధికారులు,ప్రజా ప్రతినిధులు స్వచ్ఛభారత్ సేవక్ ప్రతిజ్ఞను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ప్రజల కొరకు అందజేసిన చెత్త సేకరణ బుట్టాలను వారు ప్రజలకు అందజేశారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండి తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని గాంధీ జయంతి నాటికి పరిశుభ్ర భారతావనిని సాధించే విధంగా ప్రజలు భాగస్వామ్యులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ వడ్డె వీరేంద్ర,నాగప్ప, నరేష్,కోదండ రాముడు,మనోహర్, సురేంద్ర,చిన్న హుస్సేన్,గ్రామ పారిశుద్ధ కార్మికులు రాజశేఖర్,మద్దిలేటి, శామ్యూల్,సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గల అన్ని గ్రామ పంచాయతీల యందు గ్రామ సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చెత్త సేకరణ బుట్టాలను పంపిణీ చేశారు.

## వాహన బీమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



ఏలూరు వాహన బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం భీమా కంపెనీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో మోటారు వాహనముల ఇన్సూరెన్స్ కంపెనీల ఉద్యోగులతో మరియు సర్వేయర్స్ తో వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా డిటిసి షేక్ కరీం మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. అదే సమయంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు చనిపోయిన వారి లోటు తీర్చలేకపోయినా, వారి కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడకుండా మోటారు వాహనాల భీమా పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధుల సందేహాలను ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం నివృత్తి చేశారు దానితోపాటు రహదారి భద్రత లో వారిని భాగస్వాములు చేశారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లాలోని ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు మరియు సర్వేయర్లు ఆర్టీవో కృష్ణారావు మరియు మోటార్ వాహనముల తనిఖీ అధికారులు బి భీమారావు బి శేఖర్ పాల్గొన్నారు

## సైన్స్ డ్రామా ఫెస్టివల్, అన్వేషణ్ ల గోడపత్రికలు ఆవిష్కరణ



తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఛాంబర్ లో "సైన్స్ డ్రామా ఫెస్టివల్" ఑ రామయ్య యూనివర్సిటీ వారి "అన్వేషణ" గోడ పత్రికలనూ వర్సిటీ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు చేతుల మీదగా ఆవిష్కరణ జరిగింది. ఫిబ్రవరి 20, 21న కర్ణాటక రాష్ట్రంలోని రామయ్య విశ్వవిద్యాలయం నందు సాంస్కృతిక అంశాలలో ప్రతిభావంతులను గుర్తించుటకు "అన్వేషణ్" కార్యక్రమ గోడపత్రికనూ, ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ డే సందర్భంగా "సైన్స్ డ్రామా ఫెస్టివల్" గోడపత్రికను ఆవిష్కరించారు. డైరెక్టర్ ఆఫ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో జరిగే ఈ రెండు కార్యక్రమాలలో "విద్యార్థి – కళాకారులు" పాల్గొని విజయం సాధించాలని వర్సిటీ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఎన్ సి రాయుడు, ఆచార్య మురళీధర్, కోఆర్డినేటర్స్ డా. పత్తిపాటి వివేక్, డా పాకనాటి హరికృష్ణ పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావు చిలక జ్యోస్యం చెపుతున్నాడు

### ప్రభుత్వ విప్..అది శ్రీనివాస్

**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఎమ్మెల్యే గా ఓడిపోయిన తర్వాత ఎర్రబెల్లి దయాకర్ రావు చిలక జ్యోతిష్యం చెపుతున్నాడని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఎర్రబెల్లి కి అంతగా జ్యోతిష్యం తెలిస్తే ఫాంహౌస్ లో పడుకున్న కేసీఆర్ ఎప్పుడు లేస్తాడో చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ కేసు లో కేటీఆర్ ఎప్పుడు జైలు కు పోతాడో చెప్పాలి. నలభై ఏళ్లు రాజకీయాల్లో ఉండి చిన్న అమ్మాయి చేతిలో చిత్తు గా ఓడిపోయినా సిగ్గు రాలేదా ? బీఆర్ ఎస్ లో ఉన్న ఎర్రబెల్లి కి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తున్నాయి.. మా ఎమ్మెల్యేలు గురించి ఎర్రబెల్లి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఇప్పటికే మీ వాళు 10 మంది పోయారు. మిగిలిన వారినైనా కాపాడుకో. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ను ఓర్వలేకనే ఎర్రబెల్లి విమర్శలని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ ఒకే సారి చేసిన ప్రభుత్వం మాది. మా ప్రభుత్వం స్థిరంగా ఉంది. అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. బండి సంజయ్ కేంద్ర మంత్రి హోదాలో ఉండి రాహుల్ గాంధీ పైన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు. మోదీ కులం పైన సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడా చులకన గా

# బొమ్మ ఉపేందర్నాథ్ ఆద్వర్యంలో కె.సి.ఆర్ క్రికెట్ ట్రోఫీ.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 15 ఫిబ్రవరి 2025** భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకుడు బొమ్మ ఉపేందర్నాథ్ రెడ్డి ఆద్వర్యంలో ప్రియతమ నాయకుడు, రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు 17 ఫిబ్రవరిని దృష్టిలో పెట్టుకొని రాజేందర్ నగర్ నియోజవర్గ పరిధిలోని పెద్ద మంగళరంలోని హాట్ స్పాట్ క్రికెట్ స్టేడియంలో కె.సి.ఆర్ ట్రోఫీ నిర్వహించడం సందర్భంగా రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆటను మొదలుపెట్టడం జరిగినది, ఇందుకు గాను ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నీలకంఠం శివరామకృష్ణ, చావా సందీప్, తెల్ల జస్వంత్, ఒంటెద్దు రాజశేఖర్ రెడ్డి, షేక్ ఆరిఫ్ మహమ్మద్, బండారు ఉదయ్ కిరణ్ లు ఎంతో శ్రమకోర్చి సహకారాన్ని అందించారని, ఈ సందర్భముగా మొత్తం 14 జట్టులు: అవాస ప్రైడ్, గరుడా, వీ.టీ నైట్స్, ఎక్స్ట్రీమ్ 11, ఔరెలిలా అవెంజర్స్, వారియర్స్ %శ×%, ఏస్ అట్లాంటిస్, జై భవాని, ఈగెల్స్, జై వీర్ హనుమాన్, జీ 2 స్ట్రైకర్స్ , జై హనుమాన్ %శ×%, ఆల్ఫా %శ×%, ఐరా స్పోర్ట్స్ ఆటలో పాల్గొన్నారని వారితో పాటు అతిథులుగా పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, విష్ణువర్ధన్ రెడ్డి, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, రామసుబ్బ రెడ్డి, బుద్దోలు బాబు, షేక్ ఆరిఫ్, దిలీప్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమణలకు పాల్పడిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలి
## -బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 15 :**మందమర్రి మార్కెట్ ప్రాంతంలో ఆక్రమణలకు పాల్పడిన ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి మున్సిపల్ పరిధిలోని మందమర్రి మార్కెట్ ప్రాంతంలో రోడ్లు కాలువలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బడా వ్యాపారస్తులు రోడ్లు కాలువలను ఖాళీ స్థలాలను ఆక్రమిస్తూ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరామన్నారు. అలాగే రామకృష్ణ మెడికల్ షాప్ నుండి అజయ్ క్లాస్ స్టోర్ క్రింది వరకు గల పాత కాలువపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి కాలువను పునర్నిర్మాణం చెయ్యాలన్నారు. అన్ని షాపుల ముందు గల కాలువను ఆక్రమించడం వల్ల వర్షపు నీరు పోకుండా ఉన్నటువంటి నిర్మాణాలను తొలగించాలని, స్టేట్ బ్యాంక్ ముందు గల కాళీ స్థలంలో ప్రజల సౌకర్యార్థం గ్రంథాలయాన్ని నిర్మించాలని కోరారు.కూరగాయల మార్కెట్ ప్రాంతంలో రోడ్లను ఆక్రమించి ముందుకు జరిపి నిర్మాణాలు చేసినందు వల్ల రద్దీ ఏర్పడి వినియోగదారులకు ఇబ్బంది కలుగుతున్నందున రోడ్డును వెడల్పు చేసి రద్దీని నివారించలన్నారు. గంప శంకరయ్య జి మార్ట్, రాజయోగి షాపింగ్ మాల్ ప్రక్కన ప్రజల సౌకర్యార్థం విశాలమైన రోడ్లు ఉండేవి వాటిని ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మాణాలు చేసినారు వాటిని వెంటనే తొలగించగలన్నారు. వీరి వెంట బి.ఎస్.పి నాయకులు గాజుల శంకర్, ఎండి మతిన్ ఖాన్, బొర్లకుంట రాయలింగులు పాల్గొన్నారు.

## సి. ఐ చేతుల మీదుగా వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం
## -మానవత్వాన్ని చాటుకున్న హెూమ్ గార్డ్ దాసరి శ్రావణ్ కుమార్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 15:**మందమర్రి మండలంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సింగరేణి ఏరియా హాస్పిటల్ దగ్గర వృద్ధ దంపతులు అట్కపురం రాజం, రాజేశ్వరిలు నివాసం ఉంటున్నారు. వీరి ఒక్కగానోక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా రాజంకు చేయి లేదు, రాజేశ్వరికి పక్షవాతం వచ్చి మంచాన పడ్డది . మందమర్రి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ దాసరి శ్రావణ్ కుమార్ వీరి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని మీడియా పత్రికల ద్వారా, స్వచ్ఛంద సంస్థలకు వారు ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యను తెలియజేసి కొంత నగదును సేకరించారు. వచ్చిన మొత్తాన్ని నిత్యావసర వస్తువులను, శనివారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి చేతుల మీదుగా 8005 రూపాయల నగదు 75 కిలోల బియ్యం, రెండు దుప్పట్లు, పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల గౌతమ్ చారి, వంశీ, ఎం.డి సద్దాం లు పాల్గొన్నారు. ఎవరైనా దాతలు వీరిని ఆదుకోవాలనుకుంటే నేరుగా ఈ నెంబర్ కు 93939 41940 ఫోన్ పే చేయవచ్చున్నారు.

## మిలిటరీ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకాన్ని నిషేధించిన అమెరికా

వాషింగ్టన్ ఫిబ్రవరి 15 : మహిళా క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనడాన్ని నిషేధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా ఆ దేశ మిలిటరీ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకాన్ని నిషేధించారు. ఈమేరకు అమెరికా సైన్యం ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేసింది. ' ట్రాన్స్‌జెండర్లు సైన్యంలో చేరడాన్ని అమెరికా మిలిటరీ విభాగం నిషేధిస్తుంది. అదే విధంగా సర్వీసులో ఉండగా, లింగమార్పిడి విధానాలకు అనుమతించబోం. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. అమెరికాకు సేవ చేయాలనుకునే జెండర్ డిస్ఫోరియా వ్యక్తులను మేం గౌరవిస్తాం. తమను తాము ట్రాన్స్‌జెండర్‌గా భావించే వారి నియామకాలను ఆపేస్తున్నాం.ఇప్పటికే సర్వీసులో ఉన్నవారు లింగమార్పిడి చేయించుకోవడానికి సంబంధించిన వైద్య ప్రక్రియలను నిలిపి వేస్తున్నాం ' అని రాసుకొచ్చారు. ట్రంప్ మొదటిసారి అధికారం లోకి వచ్చిన సమయంలో కూడా ట్రాన్స్‌జెండర్లు సాయుధ దళాల్లో చేరకుండా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అప్పటికే మిలిటరీలో పనిచేస్తున్న వారిని కొనసాగించారు. ఇక ప్రమాణ స్వీకారానికి ముందు నిర్వహించిన ర్యాలీలో మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనకుండా నిలువరిస్తానని ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆ దిశగా ఇటీవల కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. తాజాగా ఆర్మీలో ట్రాన్స్‌జెండర్ల నియామకాన్ని తొలగించారు.

# ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -15 (ప్రజా బలం ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు.అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని,ఆయా చోట్ల ఇసుక అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో ప్రారంభమైన శివ పంచాయతనం శ్రీ దుర్గా మల్లేశ్వర విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం.



**మాల్కాపూర్, తూప్రాన్, ఫిబ్రవరి, 15. ప్రాజబలం ప్రతినిధి.**మెదక్ జిల్ల తూప్రాన్ మండలం మల్కాపూర్ లో నూతనంగా అమిరిశెట్టి సతీష్ కుమార్, వీణ లు నిర్మించిన శివ పంచాయతనం, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు శనివారం ఉదయం 8 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గురువంధనం, వేధస్వస్తి, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య, ప్రాషణ, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, ఆఖండదీప స్థాపన, వాస్తు పూజ, నవగ్రహ సహిత సర్వతిభద్ర మండపారాధన, ప్రధాన కలశ స్థాపన , సాయంత్రం 5 గంటలకు అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, మూల మంత్ర జపములు, జలాదివాసం, ప్రదోష కాల పూజలు, హారతి, మంత్ర పుష్పం, తీర్ధ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమం అమీరిశెట్టి సతీష్ కుమార్, వీణ పుణ్య దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ ప్రజలు పుర ప్రముఖులు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ కాలచక్రం శ్రీ వైష్ణవ అయుత చండీ అతి రుద్రం శ్రీ సీతా రామ సామ్రాజ్య పట్టాభిషేకం 86 వ విశ్వశాంతి మహారాణిగా మహెూత్సవం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 15 :** మంచిర్యాల నియోజకవర్గంలోని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సి సి సి పోలీస్ స్టేషన్ ఎదురుగా వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ కాలచక్రం శ్రీ వైష్ణవ అయుత చండి అతిరుద్రం శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 86 వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన జరిగింది.శనివారం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 15 :** బంజారాహిల్స్ లోని బంజారా భవన్ లో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి పాల్గొన్న మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు భారతదేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహరాజ్ సమాజానికి ఆయన చేసిన సేవలు మరవరానివి, గిరిజనుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కొరకు ప్రత్యేక శిబిరాలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 :** జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ,శిశు, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.

జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఈ నెల 17వ తేదీన మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి,భీమారం మండలాల వారికి ఈ నెల 18వ తేదీన చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట,నెన్నెల,భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్ / అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ సమీపంలో గల సింగరేణి కళావేదిక,లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక (వ్యవసాయ మార్కెట్ యార్డు)లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా,వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ,చెవిటి) శ్రవణ యంత్రాలు,అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు,చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు.బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు 80 శాతం వైకల్యం, ఇతర సహాయ ఉపకరణాలకు 40 శాతం/ఆపైన తప్పనిసరిగా ఉండాలని,యు.డి.ఐ.డి. కార్డు/కార్డు నమోదు రశీదు నకలు ప్రతి,సదరం వైద్య ధృవ పత్రము / జిల్లా మెడికల్ బోర్డు/అప్పిలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధృవీకరణ పత్రము నకలు ప్రతి,ఆధార్ కార్డు,కార్డు నకలు ప్రతి, సంబంధిత తహశిల్దార్చే పొందిన ఆదాయ ధృవపత్రము (గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల 50 వేల రూపాయలకు మించి ఉండరాదు),దరఖాస్తుదారుని వయస్సు 16 సం.ఎల కంటే తక్కువ ఉండకూడదని, ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫొటోలు జత చేయాలని తెలిపారు.నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంప్కు హాజరయ్యే వారు తప్పనిసరిగా సదరం ధృవపత్రంతో పాటు యు.డి.ఐ.డి.కార్డు ఉండాలని, లేని వారు ఆన్లైన్లో




%ఫ్ట్రజాం://ఘఘ.ంఖుజశ్రీఖఎఖఅఖతీఎ.స్త్రశీజ.ఱఅ%/ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసిన రశీదు తీసుకొని రావాలని తెలిపారు.గత 3 సంవత్సరాల కాలంలో శాఖ ద్వారా ఏ రకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగదని తెలిపారు. ఇతర వివరాలకు 6300556075, 8688531109 నంబర్లలో సంప్రదించవచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కొరకు ప్రత్యేక శిబిరాలులి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 : జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ,శిశు, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఈ నెల 17వ తేదీన మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి,భీమారం మండలాల వారికి ఈ నెల 18వ తేదీన చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట,నెన్నెల,భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్ / అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ సమీపంలో గల సింగరేణి కళావేదిక,లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక (వ్యవసాయ మార్కెట్ యార్డు)లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా,వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ,చెవిటి) శ్రవణ యంత్రాలు,అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు,చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు.బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు 80 శాతం వైకల్యం, ఇతర సహాయ ఉపకరణాలకు 40 శాతం/ఆపైన తప్పనిసరిగా ఉండాలని,యు.డి.ఐ.డి. కార్డు/కార్డు నమోదు రశీదు నకలు ప్రతి,సదరం వైద్య ధృవ పత్రము / జిల్లా మెడికల్ బోర్డు/అప్పిలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధృవీకరణ పత్రము నకలు ప్రతి,ఆధార్ కార్డు,కార్డు నకలు ప్రతి, సంబంధిత తహశిల్దార్చే పొందిన ఆదాయ ధృవపత్రము (గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల 50 వేల రూపాయలకు మించి ఉండరాదు),దరఖాస్తుదారుని వయస్సు 16 సం.ఎల కంటే తక్కువ ఉండకూడదని, ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫొటోలు జత చేయాలని తెలిపారు.నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
క్యాంప్కు హాజరయ్యే వారు తప్పనిసరిగా సదరం ధృవపత్రంతో పాటు యు.డి.ఐ.డి.కార్డు ఉండాలని, లేని వారు ఆన్లైన్లో %https://www.swavlam-bancard.gov.in%/ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసిన రశీదు తీసుకొని రావాలని తెలిపారు.గత 3 సంవత్సరాల కాలంలో శాఖ ద్వారా ఏ రకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగదని తెలిపారు. ఇతర వివరాలకు 6300556075, 8688531109 నంబర్లలో సంప్రదించవచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# విద్యతోనే భవిష్యత్తు బాగుంటుంది

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 15:** కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్పూర్తితో చదువుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు బోధించారు.

శనివారం కీసర మండలంలోని బోగారంలో గల మేడ్చెల్, ఖైరతాబాదు, అంబర్ పేట్ లకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. అవసరమైన మరమ్మత్తులు చేయించేందుకు అయ్యే ఖర్చులను యాజమాన్యానికి ఇచ్చే అద్దెలో కొంచెం కొంచెంగా మినహాయించి మరమ్మత్తులు చేయించాలని నిర్వాహకులకు తెలిపారు. స్కూలులోని వంట శాలను, స్టోరురూంను కలియ తిరిగి పరిశీలించారు. స్టోరురూంలోని వంట సామాగ్రిని పరిశీలించి తడి లేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని కలెక్టరు స్టోర్ ఇంఛార్జిని ఆదేశించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మెనులో ఏమి వండారని వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఫస్ట్ ఫేజ్ జెఈఈలో 89 శాతం సాధించిన కె.తరుణ్ ను కలెక్టరు అభినందించారు. తరుణ్ కు అవసరమైన స్టడీ మెటీరియల్ ను, అవసరమైన చేయూతనందించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, కీసర తహసీల్దారు అశోక్, ఇంఛార్జి ప్రిన్సిపల్ కేశవ, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటన



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 15:** జీనోం వ్యాలీ మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ పార్కుకు గాను ప్రత్యామ్నాయ రోడ్డు కోసం భూసేకరణ నిమిత్తం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు క్షేత్రస్థాయి భూపరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరు మ్యాప్ లను పరిశీలించి మురారిపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజయ్ వాటర్ ఫ్రంట్ ముందు నుండి రోడ్డుకై స్థలాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలతోపాటు విస్తృత తనిఖీల నిర్వహించాలి**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్, హాజరైన ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి -15** :(ప్రజాబలం ప్రతినిధి)రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల,డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని కలెక్టర్ శనివారం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు,గంజాయి సాగు నివారణ చర్యలు,మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని వివరించారు.డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల రవాణా,సాగు,వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స,కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.జిల్లాలోని ఆసుపత్రులు,మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచించారు.చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు.మాదక ద్రవ్యాల నియంత్రణ తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు.గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని,అదే సమయంలో డ్రగ్స్,గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు.మన జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ %డ% డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని,గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని,గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల మార్చే క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు.సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 23 చిత్రం పోస్టర్ ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 :** హైదరాబాద్ హైదరాబాద్ లోని డిప్యూటీ సీఎం నివాసం వద్ద 23 చిత్రం పోస్టర్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఆవిష్కరించిన మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

# గిరిజన మహిళలతో కలిసి.. ఎంపీ డీకే అరుణ స్టెప్పులు



**ప్రజాబలం ప్రతినిధి** మహబూబ్ నగర్ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకల్లో భాగంగా శనివారం మహబూబ్ నగర్ ఎస్టీమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

సంత్ సేవాలాల్ వేడుకల్లో భాగంగా పాలమూరులో ఎంపీ డీకే అరుణ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచారు. వేడుకల్లో పాల్గొన్న ఆమె.. స్థానిక బంజారా మహిళలు, యువతులతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేశారు. బంజారాల డీజే పాటకు అనుగుణంగా గిరిజన మహిళలతో కలిసి స్టెప్పులేశారు. నూతన ఉత్సాహాన్ని నింపారు.



డికే ఆరుణ మాట్లాడుతూ గిరిజను అభ్యున్నతి సంత్ సేవాలలాల్ మహారాజ్ చేసిన కృషి మరువ లేనిది. ఆధ్యాత్మికంగా, సామాజికంగా లంబాడీలు, బంజారాల బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుడు. అందుకే ఆ మహనీయుని చరిత్రను దేశ వ్యాపంగా తెలిసేలా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పార్లమెంటులో ప్రస్తావించాను. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలవడం జరిగింది. మున్ముందు కూగా హోంశాఖ మంత్రి, ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్తాము. గిరిజనుల ఆరాధ్య దైవం, ఆదర్శప్రాయుడి చరిత్రను దేశ వ్యాప్తంగా అందరు తెలుసుకునేలా చేస్తాం. బీజేపీ ఎంపీలం అందరం మరోసారి బంజారాల తరపున కేంద్రం ప్రభుత్వ పెద్దలను కలుస్తామని అన్నారు.

# యువత మేలుకో...

## సిరిసిల్ల వైద్య కళాశాల ఎంబిబిఎస్ ఫస్టియర్ విద్యార్థుల ఫ్లాష్ మాబ్



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -15(ప్రజాబలం ప్రతినిధి)యువత మేలుకో అంటూ సిరిసిల్ల వైద్య కళాశాల ఎంబిబిఎస్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ కార్యక్రమాన్ని సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా మంచి మార్గంలో వెళ్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అందరికీ స్ఫూర్తినిచ్చారు.వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్,సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి,ఎంబిబిఎస్ ఫస్ట్ ఇయర్ సెకండియర్ స్టూడెంట్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను అభినందించారు.

# 2008 డీఎస్సీ అభ్యర్థులకు పోస్టింగ్



**ప్రజ బలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 15:** డీఎస్సీ 2008 రిక్రూట్మెంట్ నందు హైకోర్టు ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు 20 మంది అభ్యర్థులు కేటాయించడమైనది,వారిలో 19 మంది అభ్యర్థులు తెలుగు మీడియం కు చెందిన వారు కాగా ఒకరు ఉర్దూ మీడియం నకు ఎంపిక చేయబడినారు. అదేవిధంగా పాఠశాల విద్యా సంచాలకులు తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశానుసారము జిల్లాలో గల గ్రామీణ ప్రాంతాలలో ఖాళీగా ఉన్న ఎస్జీటీ పోస్టులను వారికి మెరిట్ ఆధారంగా కౌన్సిలింగ్ ద్వారా తాత్కాలికంగా కాంట్రాక్టు ఉద్యోగ నియామక పత్రాలు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి అందించారు.

# సుచిత్ర నందు ముకుంద జ్యువెలర్స్ నూతన బ్రాంచ్ గొప్ప ప్రారంభం



సుచిత్ర నందు మొట్టమొదటి జ్యువలరీ ఫ్యాక్టరీ ఔట్లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ప్రారంభించారు 14 ఫిబ్రవరి శుక్రవారం ఉదయం 11.30 గంటలకు, సుచిత్ర , Venue: #04-016/1/NR,No.542,Petbasheersbad, Suchithra,Medchal Malkajgiri, Telangana% 500076, q+<ŠT K.P. Vivekananda Goud Mla (Quthbullapur) and C.Tara Chandra Reddy (Jeedimetla corporator) గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ %ఖూఎదీ%, కొత్తపేట, సోమాజిగూడ, ఖమ్మం మరియు హనుమకొండ, నందు తమ బ్రాంచిలను ప్రారంభించామని మేము ఊహించిన దానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో నేడు సుచిత్ర లో తమ ఇంకో నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగిందని సంస్థ %వీణ% నరసింహ రెడ్డి గారు తెలిపారు మరియు మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మరెన్నో బ్రాంచ్లను ప్రారంభిస్తామని తెలిపారు. %ూ: 040-28999999.



## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

## సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 :** జిల్లాలోని క్యాతన్పల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు.శనివారం క్యాతన్పల్లిలోని గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరలో ఎ.పి.ఓ. పి.వి.టి.జి.మనోహర్, ఎ.టి.డి.ఓ.పురుషోత్తం, నాయక్ పోడ్ సంఘం ప్రతినిధులతో కలిసి పాల్గొని కాలభైరవ స్వామి,మైసమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ... గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు.జాతరలో పారిశుద్ధ్యం, భక్తులకు త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని,గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, వైద్య -ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి అత్యవసర వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 :** ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గతంలో అర్హత కలిగి ఉండి దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 నుండి 28వ తేదీ వరకు మరొకసారి అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల నుండి 3 పద్ధతులలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మొదటి పద్ధతిలో టోల్ ఫ్రీ నం.040-21111111 నంబర్లో కుటుంబ పెద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆధార్ నంబర్,ఫోన్ నంబర్ వివరాలను పరిశీలించి ప్రాథమిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ఒకవేళ వివరాలు లేనట్లయితే పైఅధికారులకు దరఖాస్తు పంపించడం జరుగుతుందని తెలిపారు.2వ పద్ధతిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, 3వ పద్ధతిలో ఆన్లైన్లో%https://seeepcsurvey.cgg.gov.in% వెబ్సైట్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని,పూరించి సమీపంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత అధికారులు రోజువారిగా దరఖాస్తుల ప్రక్రియ పరిశీలించడం జరుగుతుందని,జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మున్సిపాలిటీలు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను అడ్డుకున్న పోలీసులు

**ప్రజాబలం ప్రతినిధి** మహబూబాబాద్ లో సేవాలాల్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య గొడవ జరిగింది. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, తాజా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మధ్య సేవాలాల్ వివాదం ముదురుతున్న విషయ్ం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం నాడు మహబూబాబాద్ లో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను పోలీసులు అడ్డుకున్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్ గుడి వద్ద కు వెళ్ళుతుండగా శంకర్ నాయక్ తోపాటు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు , మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మధ్య వాగ్వివాదం జరిగింది. దాంతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత ఏర్పడింది. అక్కడికి పోలీసులు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ పై మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మండిపడ్డారు. నీకు దమ్ము ధైర్యం వుంటే రాజీనామా చేయు మురళి. నువ్వు గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా నని అన్నారు. పోలీసులతో అడ్డుకోవాలని చూస్తే ఊరుకోనని ఎమ్మెల్యే మురళి నాయక్ కు వార్నింగ్ ఇచ్చారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com